
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 1, మే 2025 | 16 పేజీలు


## టెన్త్ ఫలితాల్లో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



16లో..

# పది ఫలితాలలో సిద్ధార్థ అగ్రగామి

2లో..




### సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి


కరీంనగర్ టౌన్/చొప్పదండి : కరీంనగర్ నగరంలోని సిద్ధార్థ విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి వార్షికో ఫలితాలలో అగ్రగామిగా నిలిచింది ప్రతి ఏటా సిద్ధార్థ విద్యా సంస్థల పదవ తరగతి విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టిస్తున్న విషయం అందరికీ తెలిసిందే ఈ విద్యా సంవత్సరం కూడా 10 విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యున్నత ఫలితాలను సాధించి విద్యా కీర్తి కెరటాన్ని నలుగు దిశల చాటారు కరీంనగర్ నగరంలోని మంకమ్మ తోట భగత్ నగర్ చొప్పదండి తదితర విద్యాసంస్థలలో 10 వార్షిక ఫలితాలలో మంచి మార్కులు సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు.

# పది ఫలితాల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం



16లో..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: పది ఫలితాల్లో కరీంనగర్ బ్లూబెల్స్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్లు బ్లూ బెల్స్ పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి తెలిపారు.పదో తరగతి ఫలితాలలో బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు వరుసగా పదవ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ సంవ త్సరం ఎస్ఎస్‌సి ఫలితాలలో 575 మార్కులతో కె. స్మరణి సాధించి విజయ దుందుభి మోగించారు.







## ఎస్ ఎస్ సి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య హై స్కూల్ కాన్సెప్ట్ బ్రాంచ్ విద్యార్థులు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:






జగిత్యాల జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ చైతన్య హై స్కూల్ కాన్సెప్ట్ బ్రాంచ్ 2024-25 విద్యా సంవత్సరపు పదవ తరగతి ఫలితాలలో ఘన విజయాన్ని నమోదు చేసింది ఈ సంవత్సరం ఈ బ్రాంచ్ చదువుతున్న 99 మంది విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణులయ్యారు 500 కంటే ఎక్కువ మార్కులు 54 మంది విద్యార్థులు 400 కంటే ఎక్కువ మార్కులు 44 మంది విద్యార్థులు సాధించారు కాగా కొలిచాల సుశ్మిత 573/600 పడాల భావన 568/600 మొహమ్మద్ అబ్దుల్ అజీం 558/600 అతినేని భార్గవి 557/600 సుబియ జారీన్ 552/600 కాముని జ్యోతిర్మాయ్ 550/600 మార్కులు సాధించారు ఈ సందర్భంగా డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం కేవలం టాప్ స్టూడెంట్స్ మీద దృష్టి పెట్టిన ఫలితం మాత్రమే కాదు అని ప్రతి ఒక్క విద్యార్థిపై సమానంగా శ్రద్ధ తీసుకోవడం వల్లే ఇది సాధ్యమైంది అని పేర్కొన్నారు విజయోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి కరస్పాండెంట్ గంగారెడ్డి ప్రిన్సిపాల్ గంగాధర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి గైడ్ నర్సయ్య పదవ తరగతి టీచర్లు పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు

## ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె కిషన్ ఓర్ఘూ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ ౖజె కిసాన్ ఓర్ఘూ 2008 సంవత్సరంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ సహాయ ఆచార్యులుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. తదుపరి అంచెలంచలుగా పదోన్నతి పొందుతూ ప్రస్తుతం ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. అంకిత భావంతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి మార్గదర్శనం చేస్తూ స్నేహశీలిగా, నిత్య పరిశోధకులుగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా 2020లో సత్కారం పొందారు. నిరంతరం విద్యా బోధనలో ఉన్న వీరు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి 2011లో పిహెచ్‌డి పట్టా పొందారు. యుజిసి వారి సౌజన్యంతో 2016లో బయో మాలిక్యుల్స్ అనే అంశంపై ప్రాజెక్టు పూర్తి చేశారు. స్కిల్ ఎన్ హాన్స్ మెంట్ కోర్స్ కోసం బేసిక్ ఇన్స్రుమెంటేషన్ అనే శీర్షికతో వ్రాసిన పాఠ్య పుస్తకాన్ని తెలుగు అకాడమీ వారు ప్రచురితం చేశారు. ఇంకొన్ని పుస్తకాలకు సహా రచయితగా వ్యవహరించారు. ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో 16 వరకు పరిశోధన పత్రాలు ప్రచురించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా గురుతరమైన బాధ్యతను నిర్వహిస్తూ పరిశోధనా రంగంలో నిరంతరం పరిశోధనలను కొనసాగిస్తున్న ఆచార్యుల వారికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సుబ్బారావు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుర్తింపు నేతలు, అధికారులతో స్ట్రక్చర్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, ఏరియాలోని వివిధ విభాగాల అధికారులతో జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన బుధవారం ఏరియాలో నెలకొన్న సమస్యలపై స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కారం జరిగినవని, మరికొన్ని జరగాల్సి ఉందని, అన్నింటికి సానుకూల వాతావరణంలో పరిష్కారం జరుగుతాయని తెలిపారు. ఏరియా స్థాయి ఎజెండాలోని అంశాలను ఈ సందర్భంగా అధికారులతో నాయకులు చర్చించారు. గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో క్రీడాకారుల కోసం లాన్ టెన్నిస్ 1 కోర్టు ఏర్పాటు చేయాలని, బాస్కెట్ బాల్ కోర్టు చుట్టూ తీగ జాలి, వాకర్స్ కోసం సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, సిఇఆర్ క్లబ్‌లో స్టేజికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఓపెన్ షెడ్ ఏర్పాటు చేస్తే పగటి పూట కార్యక్రమాలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఆర్జీ1 ఏరియాలో పని చేస్తున్న కళాకారులకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రాక్టీస్ చేసుకోవడానికి ఒక రూం ఇవ్వాలని, లేదా ఒక క్వార్టర్ ఇవ్వాలని, దీని వల్ల సంస్థకు సంబంధించిన సాంస్కృతిక, రక్షణకు సంబంధించిన కార్యక్రమాలను కళాకారులు కార్మికులకు అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందని, అదేవిధంగా పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు డివి రావు, ఎసిఎంఓ డాక్టర్ అంబిక, ఆంజనేయులు, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, రమేష్, పివో చంద్ర శేఖర్, జితేందర్ సింగ్, రవీందర్ రెడ్డి, హన్మంత రావు, ఎఐటియుసి నాయకులు అశ్విత, మదమ మహేష్, సురేష్, మల్లికార్జున్, సిద్దమల్ల రాజు తదితరులున్నారు.

## జిల్లా విద్యాధికారి కె.రాము ను అభినందించిన తపస్ నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ..98.20శాతం ఉత్తీర్ణతతో నాలుగు స్థానం సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము ను తపస్ నాయకులు బుధవారం సన్మానించారు.. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కృషితోనే ఉత్తమ ఫలితాలు

జగిత్యాల డీఈవో రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

ఉపాధ్యాయుల కృషి వల్లే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా నాలుగో స్థానంలో నిలిచిందని డీఈవో కె. రాము అన్నారు.జగిత్యాల జిల్లా 98.2 శాతంతో నాలుగవ స్థానంలో నిలిచిన సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీ కె. రాము కి ఎస్టియు టీ.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ ఆధ్వర్యంలో స్వీట్స్ తినిపించి, అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల సాధనకై ప్రత్యేక తరగతులతో కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్ , జిల్లా , మండల నాయకులు తిరుపతి చారి, మురళి, జోగ రవి, నంద్యానాయక్, వెంకటేష్ , నరేందర్, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పది ఫలితాలలో సిద్ధార్థ అగ్రగామి




మొదటి పేజి తరువాయి..

తమ విద్యాసంస్థలు చదివిన విద్యార్థులు 584, 582, 581, 580 మార్కులను సాధించి చరిత్ర సృష్టించారని తెలిపారు తమ విద్యాసంస్థలలో 109 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారని 179 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి కీర్తిని చాటారని తెలిపారు తమ విద్య సంస్థలలో అభ్యసించిన 409 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత చెందారని తెలిపారు 100!! ప్రతి సంవత్సరం,ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు 29 సంవత్సరాల విద్యారంగా చరిత్రలో సిద్ధార్థ విద్యా సంస్థ ఎప్పుడు ముందు స్థాయిలోనే నిలిచిందని తెలిపారు ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బసవేశ్వర జయంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ ధరూర్ మహాత్మ బసవేశ్వర స్వామి 892 వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల బసవేశ్వర కూడలి వద్ద బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకడు ఈతడిని సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదాలను లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ అని అన్నారు 12వ శతాబ్దంలో కుల రహిత సమాజం కోసం కృషి చేశారనిసమాజంలో లింగ బేధం లేకుండా స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని చెప్పిన మహనీయుడు బసవేశ్వరుడు అని అన్నారు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కష్టపడి పని చేసిన వారే జీవితంలో పెకొస్తారని చెప్పిన ఆయన సూక్తులను స్పూర్తిగా తీసుకుని పని చేద్దాం అన్నారు హైదరాబాదు ట్యాంకు బండ్ మీద కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపి బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంలో బసవేశ్వర జయంతిని అధికారికంగా నిర్వహించిదిన్నారు నేటి సమాజం యువత బసవేశ్వరుడి మార్గంలోప్రయాణించాలని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం మహిళా నాయకురాలు అనురాధ కవిత నాయకులు చిట్ల రమణ కోరుగంటి రాము ప్రశాంత్ ప్రతాప్ భగవాన్ రాజ్ వీర శైవ సంఘా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## హమాలీ రేట్లు పెంచేందుకు ఒప్పందం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కోల్ లారీ లోడింగ్, అన్ లోడింగ్ అండ్ తార్ఫాలిన్ హమాలీ వర్కర్స్ హమాలీ రేట్లు పెంచేందుకు ఒప్పందం జరిగిందని అధ్యక్షులు డప్పు మల్లేష్ తెలిపారు. సింగరేణి కోల్ లారీ లోడింగ్, అన్ లోడింగ్ అండ్ తార్పాలిన్ హమాలీ వర్కర్స్ అండ్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్‌తో జరిగిన చర్చల్లో ఈ ఒప్పందం జరిగినట్లు తెలిపారు. పెరిగిన హమాలీ ధరలు 01.05.2025 నుంచి అమలులోకి రానున్నాయని పేర్కొన్నారు. 10ౖటెర్ల లారీకి 410 రూపాయలు, 12ౖటెర్ల లారీకి 520రూపాయలు , 06 ౖటెర్ల లారీకి 360రూపాయలు హామీలు రేట్లు పెరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గండు తిరుపతి, ఉపాధ్యక్షులు సందె సంపత్, జాయింట్ సెక్రటరీ గుర్రాల శ్రీకాంత్, కోశాధికారి బండారి శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్ర వీరేశం, తోట రమేష్, అక్కపాక మల్లయ్య, కల్వల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తేమ శాతం వచ్చిన వెంటనే మిల్లుకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (ధర్మారం), ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని దొంగతుర్తి, ఖిలావనపర్తి, శాయంపేట, నంది మేడారం గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఖిలా వనపర్తి గ్రామంలో పల్లె దవాఖాన, నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులోకి తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఖిలా వనపర్తి పల్లె దవాఖానా పరిధిలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా ఏఎన్ఎంలు చెక్ అప్ నిర్వహించి అవసరమైన టీకాలు వేసుకునేలా చూడాలని అన్నారు. నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏఎన్సి రిజిస్ట్రేషన్ పరిశీలించి, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని అన్నారు. ఎన్సిడి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ, మధుమేహం వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి మిగిలి ఉన్న పెండిరగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బంజెరూ పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన 71 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో నాణ్యమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 400 ఫీట్లకు తక్కువ కాకుండా 600 ఫీట్ల లోపు ఇండ్ల నిర్మాణంలో 4 విడతల లో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం విడుదల చేయడం జరుగుతుందని, పనులు ప్రారంభించనీ లబ్ధిదారులను వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ హౌసింగ్ రాజేశ్వర్, తహశీల్దార్ వకీల్, వైద్యులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుష్మీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా హోదాతోపాటు మరింత బాధ్యత

**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**

**ఎఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



పదోన్నతి ద్వారా హోదాతోపాటు మరిన్ని బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సయ్యద్ మజారొద్దీన్, అబ్దుల్ మున్నీర్ అహ్మద్, ఎం.రాజన్న, ఆర్.బిక్ లాల్‌లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సూచించారు. వీలైనంత వరకు చట్ట పరిధిలో ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని అన్నారు.

## పదవీ విరమణ సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎంగా విధులు నిర్వహించిన కెహెచ్.ఎన్.గుప్తా పదవీ విరమణ పొందారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందిన ఆయనకు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్ పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపికలను అందజేసి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ సేఫ్టీ నూతన జిఎం రవి కుమార్, ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డివి.రావు, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, సిఎంఓఎఐ అధ్యక్షుడు కోల మల్లేష్, ఎఐటియుసి ప్రతినిధి రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు తదితరులున్నారు.

## నూతన సీఎస్‌ను కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రామకృష్ణారావు ను బుధవారం వారి కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం అందించారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## కుల వర్ణ లింగ వివక్ష వ్యతిరేకంగా పోరాడిన మహాత్మ బసవేశ్వర స్వామి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతకు వ్యతిరేకంగా బసవేశ్వర స్వామి పోరాడారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు బుధవారం జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు బసవ కూడలి వద్ద గల జగద్గురువు మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పూలమాలలు వేసి బసవేశ్వర స్వామి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని తెలిపారు.సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది జగద్గురువు మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,స్థానిక లింగాయతుల సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



పదవ తరగతి ఫలితాల్లో సింగరేణి హైస్కూల్ సెక్టార్2 విద్యార్థిని కె.అస్మిత సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీలోనే అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. బుధవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్ విద్యార్థిని కె.అస్మితను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఉపాధ్యాయినీలు రేష్మ, కళ్యాణి, స్వప్న రాణి, నాగరాణి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## లారీ డ్రైవర్‌కు 10 సంవత్సరాల జైలు శిక్ష

**-జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి నారాయణ**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి,అజాగ్రత్తగా, అతివేగంగా లారీని నడిపి,పట్టణానికి చెందిన సంకేత్ అనే వ్యక్తి మృతికి కారణమైన లారీ డ్రైవర్ షేక్ ఇషాక్ కు10 సంవత్సరాల జైలు శిక్ష,రూ.20,500/జరిమానా విధించినట్లు జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళితే..తేదీ 0102 2022 రోజున సంకేథ్ తన ద్విచక్ర వాహనంపై మెటపల్లి బస్ డిపో నుండి ఏకలవ్య నగర్ కు తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో తిశి 25గి 6877 అనే లారీ నంబర్,నిజామాబాద్ జిల్లాకు చెందిన డ్రైవర్ షేక్ ఇషాక్ మద్యం సేవించి,లారీని అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి ముందు నుండి వెళ్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సంకేత్ ను ఢీకొట్టగా.. తీవ్రగాయాలు అయి,అక్కడికక్కడే మృతి చెందాడు.ఈవిషయమై మృతుడి మామ రాజశేకర్ మెటుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. అప్పటి ఎస్.ఐ సదాకర్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి,ఛార్జ్ షీటు దాఖలు చేశారు.కోర్టు కానిస్టేబుల్ రంజిత్,సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లు సాక్షులను ప్రవేశపెట్టగా,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం తమ వాదనలు వినిపించగా,సాక్షులను విచారించిన న్యాయమూర్తి,అడిషనల్ సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ తీర్పు వెలువరించారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

చందుర్తి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి బస్టాండ్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన నల్ల గొండ శ్రీనివాస్ అనే యువకుడు రాయల్ ఇన్ ఫీల్డ్ బుల్లెట్ వాహ నంపై చందుర్తి నుండి వేములవాడ వైపు వెళ్తుండగా కథలాపూర్ మండలం భూషణరావుపేటకు చెందిన కారు డ్రైవర్ విష్ణువర్ధన్ వేములవాడ నుండి భూషణరావుపేట వెళుతుండగా మూడపల్లి బస్టాండ్ వద్ద ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న శ్రీనివాస్ కు గాయాలయ్యాయి. చందుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## గంజాయి తరలిస్తున్న యువకుడి అరెస్ట్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలో రైల్వే స్టేషన్ ప్రాంతంలో గాజుల పేటకు చెందిన పురుషోత్తం వివేక్ అనే యువకుడు బుధవారం గంజాయి తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.వివరాల్లోకి వెళితే..ఎస్ ఐ కథనం ప్రకారం..రైల్వే స్టేషన్ ప్రాంతంలో పోలీసు సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా..పట్టణానికి చెందిన పురుషోత్తం వివేక్ అనే వ్యక్తి అనుమానస్పదంగా కనిపించగా, అతడిని పట్టుకొని విచారించి,ప్యాంట్ జేబులు తనిఖీ చేయగా ఒక నల్లటి పాలిథిన్ కవర్లో ఘాటు వాసన గల గంజాయి కనిపించినట్లు తెలిపారు. దీంతో సదరు యువకున్ని పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి, గంజాయిని,యువకున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించి నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 15 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ బుధవారం ముందు హాజరు పరుచగా 28వేల రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన గాదె సమ్మయ్యకు 3 రోజుల జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి ఎవరూ వాహనాలు నడపవద్దని ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు సూచించారు.

## నేటి నుండే సమ్మర్ క్యాంప్

ప్రభాతవార్త ఎలిగేడు:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమరీ పాఠశాలల్లో గురువారం నుండి సమ్మర్ క్యాంపు ప్రారంభిస్తున్నామని ఎంఈఓ నరేంద్ర చారి తెలిపారు ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి చదివే పిల్లలకు తెలుగు మ్యాథ్స్ ఇంగ్లీష్ లలో బేసిక్ స్కిల్స్ నేర్పిస్తామన్నారు ఉదయం 8 గంటల నుండి 10:30 వరకు తల్లిదండ్రులు మీ పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను కూడా పంపించవచ్చున్నారు సమ్మర్ క్యాంపు 40 రోజులు ఉంటుందన్నారు

## మండల్ టాపర్ ను సన్మానించిన ఎంఈఓ

కథలాపూర్ ప్రభాతవార్త



జడ్.పి.హెచ్.ఎస్ సిరికొండ పాఠశాలలో మండల్ టాపర్గా నిలిచిన ఉప్పుల వర్షిని సన్మానించిన మండల ఎంఈఓ లోకిని శ్రీనివాస్, మండలం లోని సిరికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 14 మంది విద్యార్థులు, 10 వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, 100 శాతాన్ని సాధించి నందుకు విద్యార్థులు అందరినీ అభినందిస్తున్నానని, విద్యార్థుల యొక్క విజయాన్ని ఉపాధ్యాయులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ లోకిని శ్రీనివాస్ తెలిపారురాబోయే విద్యా సంవత్సరంలో కూడా మరింత మంచి ఫలితాలు సాధిస్తామని ఈ సందర్భంగా ఎంఈఓ లోకిని శ్రీనివాస్ తెలిపారు ఈ పాఠశాలలో చదివిన విద్యార్థిని కుమారి ఉప్పుల్ వర్షిని 525 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినందుకు విద్యార్థిని నీ అభినందించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## పలు కార్యమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కథలాపూరు మండలంలో బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. తండ్రియాల గ్రామంలో మాజీ సర్పంచ్ గడీల గంగా ప్రసాద్ ఏర్పాటుచేసిన నూతన ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్ ను ప్రారంభించారు, అనంతరం తకళ్ళపల్లి గ్రామంలో గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ,పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, నాయకులు అల్లకొండ లింగం గౌడ్. మొలిగే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చ రించారు. బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం అవగాహన వాల్ పోస్టర్లను, కరపత్రాలను, స్టిక్కర్లను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధ సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు. చట్టంలోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యవర్గాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్ లక్షీ ్మ నారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్, గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, డిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు వేసవి సెలవులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు మే నెలంతా వేసవి సెలవులు కమీషనర్ క్రాంతీ వెస్లీ ప్రకటించిందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ !! హెల్పర్స్ అసోయేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సాయీశ్వరీ తెలిపారు. హైదరాబాద్‌లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయంలో కమీషనర్ ఎ.క్రాంతి వెస్లీతో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ !! హెల్పర్స్ అసోయేషన్ (ఎఐటియుసి), ఇతర సంఘాలతో జరిపిన చర్చలలో వేసవి కారణంగా తల్లులకు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలకు రావటానికి కష్టతరంగా ఉందని, లబ్ధిదారులకు టేక్ హోంరేషన్ ఇచ్చి సెలవులు ప్రకటించాలని వినతి మేరకు కమీషనర్ సానుకూలంగా స్పందించి వేసవి సెలవులు మే నెలంతా ప్రకటించినందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కకు, కమీషనర్‌కు, అధికారులకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేన్ (ఎఐటియుసి) తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

### మండల స్థాయిలో 95.2!! సాధించిన విద్యార్థులు

**కోరుట్ల, ప్రభాతవార్త :** బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కోరుట్ల మండలంలోని 18 పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలల నుండి 724 మంది విద్యార్థులు హాజరుకాగా 680 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, మండలంలో 95.2!! ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గంగుల నరేష్ తెలిపారు. మండలంలోని ఐదు పాఠశాలలు 100!! ఉత్తీర్ణ సాధించాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసుఫ్ నగర్, ఐలాపూర్, నాగులపేట, ఏకీన్పూర్, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ కోరుట్లలో, మండలంలో 555 మార్కులతో మోడల్ స్కూల్ కల్లూర్ విద్యార్థిని కుమారి టీ.దీపిక ప్రథమ స్థానంలో,552 మార్కులతో జడ్పీహెచ్ఎస్ మోహన్ రావు పేట పాఠశాల విద్యార్థి శీ.సాయి దీప్ ద్వితీయ స్థానం సాధించారు.

## దేశ వ్యాప్తంగా కుల గణనచేయాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ విజయం

కోరుట్ల, ప్రభాతవార్త :



దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కులగన నూటికి నూరు శాతం ప్రజా మోదం పొందింది అనడానికి నిదర్శ నమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘన విజయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గతం లో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర నిర్వహించిన సందర్భంగా దేశంలో ఉన్న పరిస్థితులు దేశ ప్రజలందరికీ సమాన హక్కులు అవకాశాలు కల్పించాలంటే దేశంలో కుల గణన చేయాలని ఆనాడు నిర్ణయం తీసుకున్న దానికి అనుగుణంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కులగన ణ చేపట్టిందని ఈరోజు దేశవ్యాప్తంగా కులగనణ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దూరదృష్టితో చెప్పింది నేడు అక్షర సత్యమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా ఒప్పుకుని రానున్న జనాభా లెక్కల సందర్భంగా కుల గణన అమలుకు సిద్ధం అయిందన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో పాత్ ఫైండర్ విద్యార్థుల ప్రతిభ

ఐనవోలు,ప్రభాతవార్త

పదవ తరగతి ఫలితాల్లో పాత్ ఫైండర్ పాఠశాల విద్యార్థులు ఆర్.జ్యోతి 572/600,ఈ.అక్షిత 567/600,జి. సంజయ్ 563/600 మార్కులతో ఉత్తమ ఫలితాలు సా ధించినట్లు ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎండి సుభానుద్దీన్ బుధవారం తె లిపారు.ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాల నుం డి మొత్తం 31 మంది విద్యార్థులు హాజరై కాగా 13 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. పాఠశాల యజమాన్యం డైరెక్టర్ వెంకటేశ్వరరావు,ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

# కోరుట్ల వార్త



## ఎస్.ఎస్.సి ఫలితాలలో భీమారం మండలం ప్రభుత్వ పాఠశాలలు 99!! ఉత్తీర్ణత

భీమారం, ప్రభాతవార్త :

ఎస్ఎస్సి బోర్డు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో భీమారం మండలం లోని ఐదు ప్రభుత్వ పాఠశాలలో 99!! ఉత్తీర్ణత సాధించారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కలుపుకొని మొత్తం విద్యార్థిని విద్యార్థులు 214 ఉండగా 211 మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి ఎంఈఓ మధుసూదన్ రెడ్డి తెలిపారు. భీమారం మండలంలోప్రథమ స్థానంలో చిలువేరి విదూష 568, పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వెంకట్రావు పేట్, ద్వితీయ స్థానంలో పల్లికొండ పవన్ 567 మార్కులు సాధించారు.ఆయా గ్రామాల ప్రజలు యువకులు పాఠశాలల ఉపాధ్యాయులను, మండల విద్యాధికారి అభినందించారు.

## ఎస్.ఎస్.సి ఫలితాలలో మేడిపల్లి మండలం ప్రభుత్వ పాఠశాలలు 98 శాతం ఉత్తీర్ణత

మేడిపల్లి, ప్రభాతవార్త;

మేడిపల్లి మండలం లోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఈరోజు వెలుబడిన పదవ తరగతి ఫలితాల్లో నూటికి 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో అన్ని పాఠశాలల్లో కలుపుకొని మొత్తం విద్యార్థిని విద్యార్థులు 411 ఉండగా 403 మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి తెలియజేశారు. మేడిపల్లి మండలంలోప్రథమ స్థానంలో ఉప్పు అనన్య 565 మోడల్ స్కూల్ మేడిపల్లి, ద్వితీయ స్థానంలో లీ. ఆశ్రీత్ 553 జడ్.పి.హెచ్.ఎస్. కొండాపూర్ లున్నారు.ఆయా గ్రామాల ప్రజలు యువకులు పాఠశాలల ఉపాధ్యాయులను, మండల విద్యాధికారి అభినందించారు. అలాగే మండలంలో పదవ తరగతి ఫలితాల్లో అన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల అందరికీ మండల విద్యాధికారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలెక్టర్ కార్యాలయంలో విశ్వగురు బసవేశ్వర జయంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విశ్వగురు శ్రీ బసవేశ్వర జన్మదినం ని పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము జగిత్యాల లో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఎస్ సి అబివృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ , వివిధ శాఖలకు చెందినా జిల్లా అధికారులు బి సి అభివృద్ధి కార్యాలయ సిబ్బంది బి సి కుల సంఘాల నాయకులు లింగాయత్ కుల పెద్దలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారుఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బసవేశ్వరుని గొప్పతనాన్ని వివరిస్తూ వారు బోదించిన సమానత్వం సామజిక న్యాయం మానవత విలువలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు

## బిసి కులగణనకు ఆమోదించిన ప్రదానికి ధన్యవాదాలు

**నార్కట్‌పల్లి ప్రబాతవార్త ఎప్రిల్ 30** కేంద్ర క్యాబినెట్ ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా జన గణన తో పాటు కులగన చేయాలని దేశంలో బీసీలు అనేకమంది అనేక సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంపై బీసీ ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సందర్భంగా దేశములో కులగనన 1931లో మాత్రమే జరిగిర భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య రజక ఒక ప్రకటనలో తెలిపారు.

# పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

-తక్కువ మార్కులు వచ్చాయని, ఉత్తీర్ణత సాదించలేక పోయామని నిరాశ చెందవద్దు
-తల్లిదండ్రులు ధైర్యం కల్పించే విధంగా వాళ్లను ప్రోత్సహించాలి
- ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త.



పదో తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులు తమ ఫలితాలపై ఒత్తిడికి లోనవ కుండా ఉండాలని, ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలను తీసుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు. తక్కువ మార్కులు వచ్చాయని నిరాశ చెంది ఏదైనా అఘాయిత్యం చేసుకుంటే అలాంటి తరహా నిర్ణయాలు తల్లిదం డ్రులు, న మా జం, వి ద్యా ర ం గా న్ని చింతించే విధంగా మార్చేస్తాయి అన్నారు. పరీక్షలలో మార్కులు జీవితానికి తుది నిర్ణయం కావని పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే జీవితంలో ఓడినట్టు కాదని మార్కులు కేవలం కొలమానం మాత్రమేనని జీవితం మరెన్నో అవకాశాలతో నిండి ఉంది అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు ఈ సందర్భంలో పిల్లలకు మానసికంగా ధైర్యం కల్పించే విదంగా తోడుగా ఉండాలి, వాళ్లను ప్రోత్సహించాలి, విఫలతల్ని అంగీకరించి దాన్ని మించిన విజయాల వైపు దారి చూపాలి అన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎఎస్ఐ రామ్మూర్తికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



విధి నిర్వహణలో అందరి మన్ననలు అందు కొని స్వచంద పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ రామ్మూర్తి ని శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్పూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి నారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రామ్మూర్తి గారిని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఆర్ఎస్ఐ రమేష్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి ఫలితాలలో బీర్ పూర్ మండల ప్రభంజనం

-అన్ని పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత
-ప్రభుత్వ పాఠశాలల్లో టాప్ ర్యాంకర్‌లు
-ప్రభుత్వ పాఠశాలలలో జిల్లాస్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు

బీర్ పూర్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో ప్రభుత్వ పాఠశాలల్లో ఈరోజు వెలుబడిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో కలుపుకొని మొత్తం విద్యార్థిని విద్యార్థులు 183 ఉండగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి ఎంఈఓ నాగభూషణం తెలియజేశారు. జిల్లాస్థాయి ప్రభుత్వ పాఠశాలల్లో బీర్పూర్ ప్రభుత్వ పాఠశాలలో ముందంజ ప్రథమ స్థానంలో కడారి అమూల్య 580 జడ్పీహెచ్ఎస్ బీర్పూర్. ద్వితీయ స్థానంలో బుష హర్ష 576. తుంగూర్ జడ్.పి.హెచ్.ఎస్. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మొత్తంగా చూసుకుంటే జిల్లా స్థాయలో ప్రభుత్వ పాఠశాలల్లో బీర్పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు జిల్లా స్థాయిలో ముందంజలో నిలిచాయి. అత్యధిక మార్కులతో జిల్లా స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలల్లో బీర్పూర్ మండలంలోని బీర్పూర్ హై స్కూల్ విద్యార్థి కడారి అమూల్య 580 మార్కులతో ప్రథమ స్థానంలో, జిల్లాలో ద్వితీయ స్థానంలో తుంగూరు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థి భూష హర్ష 576 మార్కులతో ద్వితీయ స్థానంలో, అదేవిధంగా మండలంలో ప్రథమ స్థానంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం. బీర్పూర్ మండలంలో బీర్పూర్, నరసింహుల పల్లె, తుంగూర్, కొల్వాయి నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం149 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ల ఫలితాలు మండలంలో ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 100!! ఉత్తీర్ణతతో ఫలితాలు సాధించారు. మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలలో కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నిలవడం గమనార్హం. ఈరోజు వెలువడిన ఫలితాలతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషంతో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని కడారి అమూల్య, భూష హర్షా లను ఆయా గ్రామాల ప్రజలు యువకులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అభినందించారు. మండలంలో పదవ తరగతి ఫలితాల్లో అన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల అందరికీ మండల విద్యాధికారి నాగభూషణం శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమ్మర్ బాక్సింగ్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ ను అసోసియేషన్ అధ్యక్షులు పాదం మహేందర్, సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్ ప్రారంభించారు. బుధవారం సాయంత్రం జగిత్యాల మినీ స్టేడియంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ బాక్సింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుండి ఉ. 7:30 వరకు,సా.6 గంటల నుండి సా.7.30 గంటల వరకు మే 1 నుండి నెలరోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న క్రీడాకారులకు ఉచితంగా బాక్సింగ్ కిట్టు ను అందజేయనున్నట్లు అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షుడు పాదం మహేందర్, సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్, అసోసి యేషన్ సభ్యులు అరుణ్ ,పాదం తిరుపతి,కిరణ్, కోచ్ వంశీ కృష్ణ,రాకేష్, సతీష్,క్రీడాకారులు దుగ్యాల రాఘవ్ రావు, సాకేత్,వరుణ్, త్రినేశ్, కార్తిక్,స్వరాలి, శ్రయాన్స్ సింహ,తన్వీ, విద్యాధిప్ ,రిషీత్,శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## జిల్లా విద్యాధికారికి సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జగిత్యాల జిల్లా 98.2 శాతం తో, నాలుగవ స్థానంలో నిలిచిన సందర్భంలో, జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము కు పిఆర్టియు టీ ఎస్ జగిత్యాల జిల్లా సంఘ పక్షాన జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్వీట్స్ తినిపించి, శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల ఫలితాల సాధనలో అద్భుతంగా పనిచేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసించారు. రాబో వచ్చే సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలిపే విధంగా ఉపాధ్యాయులందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ వి యన్ రాజు మహేష్ తోట రాజేష్ సురేందర్ బొమ్మ కంటి రవి రాజగోపాల్ రాకేష్జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ నాయకులు రాజేందర్ శంకరయ్య కుమారస్వామి వినోద్ సురేందర్ ప్రమోద్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగంలో శ్రమ దోపిడీని అరికట్టాలి

**భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వెన్న మహేష్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భవన నిర్మాణ రంగంలో కార్మికులు శ్రమ దోపిడీకిగురవుతున్నారని వీటిని అధికారులు అరికట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా గౌరవఅధ్యక్షులు, ఏఐటీయుసీ నాయకులు వెన్న మహేష్ డిమాండ్ చేశారు. మహేష్ బుధవారం జగిత్యాలలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఇప్పుడు భవన నిర్మాణం రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీన్ని ఆసరాగా తీసుకుని కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు కార్మికులతో శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కూలీలకుఎనిమిది గంటలకంటే ఎక్కువ సమయం పనిచేయిస్తూ వేతనం మాత్రం ఎక్కువగా ఇవ్వడం లేదన్నారు. నిర్మాణ రంగంలో యువతకు నైపుణ్యం పెంపొందించే విధంగా ప్రభుత్వం చొరవచూపి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారు. అర్హులందరికీ లేబర్ కార్డులు జారిచేసి ప్రభుత్వ నిర్మాణ రంగంలో స్థానికులకు పని కల్పించాలని మహేష్ డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు భవన నిర్మాణ రంగ కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఉపాధి కల్పిస్తూనే శ్రమ దోపిడీని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని వెన్న మహేష్ సూచించారు. నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లాలోని సంఘాటీత, అసంఘాటీత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు గురువారం "మే డే " ను ఘనంగా జరుపుకోవాలని వెన్న మహేష్ పిలుపునిచ్చారు.

## పదో తరగతి ఫలితాల్లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 95 విద్యార్థులకు గాను 100శాతం ఉత్తీర్ణత సాధించారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి ఆశ్రితవర్మ 577 తునికి అక్షి త 575 తక్కల్ల దీపిక 574 బొక్కల హర్షిణి 571 మరిశెట్టి కృషిక570 మార్కులు సాధించారు అదేవిధంగా 24 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారు విద్యార్థినీవిద్యార్థులను ప్రిన్సిపాల్ సరితాదేవి వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ ఉపాధ్యాయబృంధం అభినందించారు

# టాపర్లుగా మోడల్ స్కూల్ విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థి ఐండ్ల అమూల్య 561 మార్కులతో మండల్ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా ఆరేపల్లి వర్షిని 549 మార్కులతో మండల ద్వితీయ టాపర్ గా, కమఠం అశ్విత 544 మార్కులతో తృతీయ టాపర్ గా, పొట్టి హాసిని 543 ఫోర్త్ టాపర్ గా నిలిచారు. 90 మంది విద్యార్థులకు గాను 90 మంది ఉత్తీర్ణులై 100శాతం రిజల్ట్ తో పాటుగా 21 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించారు. అలాగే మండలంలో మొదటి పది స్థానాలను మోడల్ స్కూల్ విద్యార్థులే కైవసం చేసుకోవడం అభినందనీయం. ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం రాజేందర్, ప్రశాంత్, గంగాధర్, అనిల్, రాము, శంకర్, మహేష్, నరేష్ తదితరులు అభినందించారు ప్రిన్సిపాల్ విద్యార్థి తో పాటుగా తల్లిదండ్రులకు సన్మానం చేశారు. ఇదిలా ఉండగా ఇబ్రహీంపట్నం మండలం లో 317 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 314 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 99. 05 శాతం మంది పాస్ అయ్యారు.మొత్తం 9 పాఠశాల కు గాను



7 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత ను సాధించాయి. మండల టాపర్ గా అమూల్య 561 మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారు. అని ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ముందంజ

**మండల విద్యాధికారి చంద్రశేఖర్**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

మెటుపల్లి పట్టణంతో పాటు,మండలంలోని ప్రభుత్వ పాటశాలల్లో,ప్రైవేటు పాటశాలలకు దీటుగా బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 97.5!! విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్ తెలిపారు.ఈఫలితాల్లో మహాత్మ జ్యోతీబాపూలే గురుకుల బాలుర పాటశాలకు చెందిన గంట నిఖిల్,చింతల అనిరామ్ లు 570 అత్యధిక మార్కులు సాధించి,మెటుపల్లి ప్రభుత్వ పాటశాలల పరిధిలో ముందంజలో నిలిచినట్లు తెలిపారు.అలాగే 11 ప్రభుత్వ పాటశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాల్లో 99శాతం శాతం ఉత్తీర్ణత

**ధర్మపురి, ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం వెలుబడగా ధర్మపురి మండలంలో 99శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 604 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 597 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. స్థానిక ఆంగ్ల వేదిక్ ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థినిజోనాథన్ జోసెఫ్ 578 మార్కులు సాధించి మండల్ టాపర్ గా నిలిచింది.అలాగే మైనార్టీ పాఠశాలకు చెందిన ఎర్ర అర్చన 563 మార్కులు సాధించగా, మగ్గిడిలోని ప్రభుత్వ మాడల్ పాఠశాలకు చెందిన మందపల్లి హర్షిత్ 552 మార్కులు సాధించాడు. నక్కలపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన సాయినాథ్ 550 సాధించగా, కస్తూరిబా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన సంజన అనే విద్యార్థిని 548 మార్కులు సాధించింది. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను స్థానిక ఎంఈఓ సీతాలక్ష్మి తో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## పదోవ తరగతి విద్యార్థినిల ఉత్తమ ఫలితాలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**







జూలపల్లి మండల కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన పాటకుల అశ్విత 568/600, గుంటి అనూష 560/600,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి సంబంధించిన విద్యార్థిని చింతం శ్రీ హర్షిని553/600, సాధించారు. అలాగే జూలపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 29 మంది 100శాతం ఉత్తీర్ణత సాదించారని,అలాగే జిల్లా పరిషత్ వడకాపూర్ పాఠశాలలో 19 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలో 96.89 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

**జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 96.89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతిలో మొత్తం 7 వేల 387 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో హాజరు కాగా 7 వేల 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 108 పాఠశాలల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్ నమోదయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (హెచ్ 1) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు!! కర్నాటి సాయిరెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ముందుగా పెహల్గాం దుర్ఘటనలో అసువులు బాసిన వారికి సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నప్రసన్న పట్ల జరిగిన సంఘటనలపై సమావేశం దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మీద జరిగిన దాడిగా పరిగణించి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆరోగ్య శాఖా మంత్రి తక్షణం స్పందించి బాధ్యులను కఠినంగా శిక్షి ంచాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుదర్శన్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రాజశేకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మశ్చగిరి, వి.సోమ్మయ్య, జిల్లాల అధ్యక్షులు సుజాత, పద్మశ్రీ, రాములు, ఎన్.సందీప్, ఆరెల్లి లక్ష్మణ్, శుభకరణ్, శ్రీనివాస్, నాగభూషణం, సీతయ్య తదితరులున్నారు.

## నేటి నుండే సమ్మర్ క్యాంప్

**ప్రభాతవార్త ఎలిగేడు:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమరీ పాఠశాలల్లో గురువారం నుండి సమ్మర్ క్యాంపు ప్రారంభిస్తున్నామని ఎంఈఓ నరేంద్ర చారి తెలిపారు ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి చదివే పిల్లలకు తెలుగు మ్యాథ్స్ ఇంగ్లీష్ లలో బేసిక్ స్కిల్స్ నేర్పిస్తామన్నారు ఉదయం 8 గంటల నుండి 10:30 వరకు తల్లిదండ్రులు మీ పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను కూడా పంపించవచ్చున్నారు సమ్మర్ క్యాంపు 40 రోజులు ఉంటుందన్నారు.

## 37 నెంబర్ గేట్ మూసివేత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మండలం కొత్తపల్లి 37వ నెంబర్ గేట్ మూసివేత నిర్ణయం వెనక్కి తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం గేట్ ముందు టెంట్ వేసుకొని బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు బాలసాని లెనిన్ మాట్లాడుతూ 39వ నెంబర్ గేట్ మూసివేయడం వల్ల విద్యార్థులు పాఠశాలకు, రైతులు పొలాలకు సుమారు 3 కిలోమీటర్ల తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, వెంటనే రైల్వే అధికారులు పునరాలోచన చేసి గేట్ మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

# మెట్‌పల్లి వార్త

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మల్లాపూర్ ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండలం వి. వి. రావుపేట్ గ్రామా నికి చెందిన 2005 2006 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భుద వారం ఘనంగా నిర్వహించుకున్నారు. పదవతరగతి బ్యాచ్ పూర్తయి 20 సంవత్సరాలు అడుగుపెడుతున్న సందర్భంగా ఆనాటి గురువులు,విద్యార్థులు అంతా ఒక్కచోట చేరి సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని లోని లక్షి ్మ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అప్పటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని, ఇప్పటి వారి కష్ట సుఖాలు పంచుకుని ఆనందంగా గడిపారు . అనంతరం గురువులకు ప్రత్యేకంగా సన్మానాలు చేసి, వారి సందేశాలు విన్నారు.కార్యక్రమం లో గురువులు నాగేష్, శ్రీనివాస్, మధు, రవీందర్, శ్రీనివాస్, స్వామి, వెంకటేష్, వెంకటేష్ రమణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## పైపు లైన్ పనులు పరిశీలించిన షాకీర్

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**



పట్టణంలోని వైయస్సార్ అర్బన్ కాలనీలో అమృత్ 2 పథకం కింద కోటి ఐదు లక్షల రూపాయల తో చేపట్టిన మంచినీటి పైపు లైన్ ఏర్పాటు పనులు బుధవారం ప్రారంభం కాగా ఆ పనులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్దికి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా పట్టణంలోని వైయస్సార్ కాలని ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ కాలానికి త్రాగు నీరు అందించేందుకు పైపు లైన్ నిర్మాణం చేపట్టాలని ఎన్నిసార్లు వినతి పత్రం అందజేసిన పట్టించుకోలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు సమస్యను తెలియజేయడంతో ప్రభుత్వం నుండి అమృత్ 2 పథకం కింద ఒక కోటి ఐదు లక్షలు మంజూరు చేయించి పైపు లైన్ ఏర్పాటు కు కృషి చేశాడని. కాలనీవాసుల దాహార్తిని తీర్చేందుకు కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబుకు షాకీర్ సిద్ధికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని సత్తక్కపల్లి గ్రామంలో శ్రీ లక్షీ ్మ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు బుధ వారం ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెంకటేశ్వర స్వామి,అమ్మవార్లను దర్శించుకుని కళ్యాణంలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ వేద పండితులు జువ్వాడి కృష్ణారావుకు తీర్థ ప్రసాద వితరణ చేసి,ఆశీర్వచనం అందజేశారు.అలాగే ఆలయ కమిటీ,గ్రామ అభివృద్ధి కమిటీలు జువాడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి లింగం,మాజీ సర్పంచ్ ఆరెళ్ళ రాజా గౌడ్ మాజీ ఎంపిటిసి వెంకటేష్,శంకర్,నేమురి భూమయ్య,భూమేశ్వర్,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# శేషా జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

42 సంవత్సరాలు కానిస్టేబుల్ నుండి ఏ. ఎస్.ఐ గా ప్రస్తుతం చందుర్తి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ మీర్జా యాహియా బేగ్ కు జిల్లా పోలీస్ కార్యాలయంలో సన్మానించి జ్ఞాపిక ఎస్పీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకం అని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని



సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అంజయ్య, ఏ ఎస్ ఐ మీర్జా యాహియా బేగ్ కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌం ప్రభాతవార్త

జిల్లాలో లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై జిల్లాలోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని సర్వే చేశారు , ఎన్ని దరఖాస్తులు ఆన్లైన్ చేశారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అర్హులైన పేదల సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సర్వే చేశారని, అర్హులకే అందేలా చూడాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలు, మండలాల్లో మొత్తం 7690 దరఖాస్తులు అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేశారని, వీటిలో ఇప్పటిదాకా 5776 వారి వివరాలు ఆన్లైన్ చేశారని వెల్లడించారు. మిగతా వివరాలు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలని



సూచించారు. వచ్చే నెల 2వ తేదీన ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల వార్డుల్లో దరఖాస్తుదారు జాబితా ప్రదర్శిస్తారని, 5వ తేదీన తుది జాబితా ప్రదర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం బసవ జయంతి సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, కుల సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాలిపెల్లిలో పౌర హక్కుల దినం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

గాలిపల్లిలో బుధవారం పౌరహక్కుల దినోత్సవము నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఒరగంటి ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా మనుషుల, కులాల మధ్య తార తమ్యాలు కనబడుతున్నాయని సూచించారు.అలాంటి వాటిని నిర్మూలన చేసినప్పుడే నిజమైన స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫారుఖ్, ఎంపిడిఓ శశికళ, ఆర్ ఐ,ఏఎస్ఐ ఫసీదుద్దీన్, ఏఈఓ అర్చన, కార్యదర్శి అనిల్, నాయకులు బాలరాజు, గుండేటి రాజు, బట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పది ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ విద్యార్థుల విజయకేతనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త







పది ఫలితాలలో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం ఎగరవేశారు. బుధవారం విడుదలైన 10 ఫలితాలలో 100!! ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు. 500 మార్కుల పైన సాధించిన వారిలో 51 విద్యార్థులు ఉన్నారు సాధించారు . విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ రాజు రెడ్డి అభినందించారు.

# వంతడుపులలో నీటి శుద్ధి యంత్రం ప్రారంభం

ఇల్లంతకుంట,ప్రభాతవా

మండలంలోని వంతడుపుల గ్రామంలో బుధవారం నీటి శుద్ధి యంత్రాన్ని గ్రామస్తులు ప్రారంభించారు. కేంద్ర హోం శాఖ సాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.నీటి శుద్ధి యంత్రం ఏర్పాటుకు కృషి చేసిన సామ బాల్ రెడ్డి, చిమ్మనగొట్టు శ్రీనివాస్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బూమల్ల అనిల్ కుమార్, కొత్త శ్రీనివాస్ రెడ్డి,కాట్నపల్లి రవి, మిట్టపల్లి మధు,పండు నరేష్,సామ సంతోష్, గుంటి మహేష్ , కొమ్ముల భూపతిరెడ్డి, దుర్గుమట్ల కనకయ్య, సింగిరెడ్డి చంద్రారెడ్డి, సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప్పరపల్లి లక్ష్మణ్, పిన్నికాశి అనిల్ ,గుంటి మహేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవయవదానంపై అవగాహన పెంచాలి

## డాక్టర్ పరికిపండ్ల అశోక్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



అవయవ దానం అత్యున్నత మైన దానమని, మానవత్వంతో అమరత్వం పొందవచ్చునని, మరణానంతర జీవం మరణించి జీవించవచ్చని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిరిసిల్ల వాసి గోనె ఎల్లప్పను తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల(టి ఈ ఓ బి డి ఏ ) సంఘం జిల్లా కన్వీనర్ గా డాక్టర్ అశోక్ నియమించారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశంలో గోనె ఎల్లప్పకు సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గా నియామక పత్రాన్ని అందజేశారు, వారు సిరిసిల్ల జిల్లాలో అవయవదానంపై అవగాహన, నేత్రదానాలు, దేహదానాలు ప్రోత్సహించవలసి ఉంటుందని, ఈ పదవి మూడు సంవత్సర కాలం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా పనిచేయవలసి ఉంటుందని డాక్టర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం

... సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



పదవ తరగతి ఫలితాల్లో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్స్,వత్తిపాక మరియు శివనగర్ వీధి విద్యార్థులు విజయ బావుటను ఎగురవేశారు.కే .ఐశ్వర్య 572, బీ .తరుణి 569, బి. లక్ష్మి 564, సచిత్ చరణ్ 562, పి. మయుఖ 561, డి. లక్ష్మి ప్రసన్న 561, వి. అక్షర చైతన్య 560, ఆర్. అక్షయ 560 మార్కులు సాధించి పాఠశాల చరిత్రను తిరగరాశారు.. అదేవిధంగా 550 ఆపైన మార్కులు సాధించిన వారు 24 మంది, 500 ఆపైన మార్కులు సాధించిన వారు 67 మంది అని పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ తెలిపారు. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ గారు మాట్లాడుతూగ్రేడింగ్ విధానమైన, మార్కుల విధానమైన ఏదైనా సరే అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఉన్నతస్థాయిలో తమ విద్యార్థులను నిలపడానికి సిద్ధార్థ బృందం ఎల్లవేళలా కృషిచేస్తుందని, దానికి నిదర్శనం వెలువడిన ఈ ఫలితాలే నని, భవిష్యత్తులో ఇంకా అద్భుతమైన విజయాలతో ముందుండేలా విద్యార్థులను తీర్చిదిద్దడంతో ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ ,ప్రధానోపాధ్యాయులు బీజు, సుధాకర్, మార్టిన్ మలిన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.....

# పది ఫలితాలలో శుభోదయ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

పదవ తరగతి ఫలితాలలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల విజయకేతనం ఎగరవేశారు.బుధవారం విడుదలైన 10 ఫలితాలలో 100!! ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎస్పీ మహేష్ గీతే అభినందించారు. కే సాత్విక 562,సోఫియా 561,ఏ నికిత 559 లు అత్యధిక మార్కులు సాధించారు.500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 21 ఉన్నారు. విద్యార్థులను,ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.

## ఇందుర్తి పాత నియోజకవర్గం చరిత్ర ఎంతో మందికి ఆదర్శం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, రచయిత, గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డి ఇందుర్తి పాత నియోజకవర్గం యొక్క చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియ చెప్పే ప్రయత్నం లో భాగంగా రెవిన్యూ పరిధి లోని గ్రామాలైన ఒక్కో గ్రామానికి ఉన్న గొప్పధనాన్ని



తెలుపుతూ తాను స్వతహాగా మెమొంటోలను తయారు చేయించి బహుకరించడం చాలా గొప్ప విషయమని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. గాగిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగంగా ఇందుర్తి రెవిన్యూ గ్రామాల యొక్క విశిష్టత, గొప్పదనాన్ని ప్రతిబింబించే ప్రత్యేకతను తెలిపే మెమొంటోలలో అక్షర మాలికను కళా హృదయంతో తయారు చేయించి, అందులో చరిత్ర సమాచారాన్ని పొందు పరిచి అట్టి ఇందుర్తి రెవెన్యూ గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జీవిత కాలం గుర్తు ఉండాలని ప్రయత్నం చేస్తున్న రాజశేఖర్ రెడ్డి కి మా ప్రత్యేక అభినందనలు అంటూ ఇందుర్తి, ఒగులాపూర్, గునుకుల పల్లి, గాగిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ప్రముఖులు, గ్రామస్థులు రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎండీ ఖాజా మొయినుద్దీన్, సన్నీళ్ళ వెంకటేష్, కల్వల రాజేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అందె స్వామి, పుల్లూరి రాజయ్య, అందె చిన్న స్వామి, సురేష్, చింతపూల నరేందర్, తోట సతీష్, పంచాయతీ కార్యదర్శి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

### ఏఎంసీ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు..

మానకొండూర్, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు వ్యవసాయ మార్కెట్



చైర్మన్ మర్రి ఓదెలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లలితాపూర్ ,వన్నారం గ్రామాలలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు గ్రామాలలో 355 పశువులకు టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం లో డా.అరవింద్ రెడ్డి, డా.సుష్మిత,సిబ్బంది రఫుల్లా,విజయలక్ష్మి ,మమత,సంధ్యా రాణి,కిరణ్ ,కనకయ్య ,పోచయ్య,రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య ,మరియ, రైతులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వంపై సోషల్ మీడియాలో ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టిన బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయగా బుధవారం వారు కోర్టుకు హాజరయ్యారు. గత కొంత కాలం క్రితం సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టడంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా బుధవారం బిఆర్ఎస్ నాయకులు మ్యాకల సాగర్ రెడ్డి, పోతరవేణి అనిల్ కుమార్, ఎడ్ల రాకేష్, షేక్ అర్షద్ లు హాజరయ్యారు. కాగా పోలీస్ కేసులకు తాము భయపడేది లేదని, ప్రజల కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తామని వారన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు రమ స్వర్గీయ మహేందర్ కూతురు సింధుజ వివాహం నరేష్ ల పెళ్లి వేడుకలు



జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో బుధవారం జరగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై నూతన వధూవరులు సింధుజ నరేష్ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, నేరెళ్ల రఘుపతి, సీనియర్ నాయకులు అంబాల రాజు, ఐలోని సాంబశివరెడ్డి, ఒగ్గు కుమార్, స్వామి, మ్యాకమల్ల రత్నం, ఎగ్గేటి సుధాకర్, బండి నాగరాజు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని జమ్మికుంట మండల మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీ రామ్ శ్యామ్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అసలైన నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించాలని ఆర్డీవో కు వివరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం ప్రభుత్వం సర్వే నిర్వహించి నిరుపేదల కుటుంబాలకు ఇండ్లను కేటాయించాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఇండ్లను కేటాయించాలని ఈ సందర్భంగా ఆర్డీవోను కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు హుజురాబాద్ నియోజకవర్గంలో నిర్మించినప్పటికి కూడా వాటి పంపిణీ జరగలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టినటువంటి డబల్ బెడ్ రూమ్‌లు నిరుపయోగంగా ఉంటున్నాయని వారు సూచించారు. దీని మూలంగా నిరుపేద కుటుంబాలు కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారు సందర్భంగా వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులదని ఆయన పేర్కొన్నారు. అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా వివిధ గ్రామాలలో ప్రారంభించాలని ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యాంసాని శశిధర్, రాజమోళి, రాజు తదితరులు పాల్గొన్నారు.





## వివాహా వేడుకకు హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు జాన



అరవింద్ వివాహం బుధవారం జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్ లో జరుగగా ఆహ్వానం అందుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఉడుత కుమార్, హరీష్ రెడ్డి, జీడి మల్లేష్, పట్టణ అధ్యక్షుడు రాజు, శివన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉప్పల్ గర్ల్స్ హైస్కూల్ నందు సమ్మర్ క్యాంప్

కమలాపూర్, ప్రభాత వార్త:

ప్రభుత్వ ఆదేశానుసారము నేటి నుండి ఉప్పల్ గర్ల్స్ హైస్కూల్ నందు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడుతుందని గర్ల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వాణి తెలిపారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనాలని తెలిపారు. ఇట్టి క్యాంపు నందు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఇండోర్ గేమ్స్, పెయింటింగ్, డ్రాయింగ్, క్రాఫ్ట్, ఆర్ట్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ నేర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఇట్టి క్యాంపుకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదన్నారు. విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకుని వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ప్రిన్సిపాల్ వాణి విద్యార్థులను కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సమ్మర్ క్యాంపు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## గురుకుల మండల టాపర్ కె. సాత్విక్ 572/600

### -- ప్రభుత్వ పాఠశాలల మండల టాపర్ 558 సాయి సిద్ధార్థ

కమలాపూర్, ప్రభాత వార్త:

బుధవారం విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉన్నాయి. కమలాపూర్ మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు (13), ప్రైవేటు పాఠశాలలు (05), రెసిడెన్షియల్ (04) పాఠశాలలు. మొత్తం 22 పాఠశాల నుండి 620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 572 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. మండల ఉత్తీర్ణత శాతం 92.26 మండలంలో మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల (బాలురు) నుండి కె. సాత్విక్ 572 మార్కులతో మండల టాపర్ గా మొదటి స్థానములో నిలవగా, కే. ధనుష్ 563 మార్కులు సాధించి మండల రెండవ స్థానంలో నిలిచాడు. ఎన్. ఉదయ్ సాయి 559 మార్కులు సాధించాడు. మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల (బాలికలు) నుండి జి. పూజిత 555 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు నుండి టి. సాయి సిద్ధార్థ 558 మార్కులతో మండల స్థాయి నాలుగవ స్థానములో నిలిచాడు. ఇందులో (13) ప్రభుత్వ పాఠశాలల్లో 221 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 191 మంది ఉత్తీర్ణులైనారు. ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 86.43 కాగా ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు నుండి టి. సాయి సిద్ధార్థ 558 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. మండల్ టాపర్ గా నిలిచిన సాత్విక్ ని పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్, జడ్‌పిహెచ్ఎస్ గూడూరు హైస్కూల్ విద్యార్థి సాయి సిద్ధార్థ ని ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎంజెపి గర్ల్స్ ప్రిన్సిపాల్ సౌజన్య విద్యార్థిని పూజిత ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో (22) పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాల నుండి (04), రెసిడెన్షియల్ పాఠశాల నుండి (02), ప్రైవేట్ పాఠశాల నుండి (03) 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. జడ్పీహెచ్ఎస్ భీంపల్లి, జడ్‌పిహెచ్ఎస్ మర్రిపల్లి గూడెం, జెడ్పీహెచ్ఎస్ శనిగరం, శ్రీరాములపల్లి,



ఎంజెపి బాయ్స్, ఎంజెపి గర్ల్స్, కాకతీయ మర్రిపల్లిగూడెం, కేరళ మోడల్ స్కూల్ కమలాపూర్, శ్రీ చైతన్య శనిగరం పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఈ సందర్భంగా కమలాపూర్ మండల విద్యాశాఖ అధికారి కే. శ్రీధర్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అధిక ఉత్తీర్ణత శాతం సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించినట్లు ప్రకటనలో తెలిపారు.

కరీంనగర్ వార్త

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

### ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభం

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ళలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి, సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.



# పదవి విరమణ అధికారులకు ఘనంగా వీడ్కోలు

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో పనిచేసి బుధవారం పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ అడిషనల్ డీసీపీగా పనిచేసిన ఏ. లక్ష్మీ నారాయణ , సీసీఎస్ ఏసీపీగా విధులు నిర్వహించిన పి. కాశయ్య, కరీంనగర్ ఎస్బీలో పనిచేసిన ఎస్సై వి. వెంకట్ రెడ్డి , ఏ ఆర్ విభాగంలో విధులు నిర్వహించిన ఏఆర్. ఎస్సై వి. బాలరాజు లు ఉన్నారు. వీరంతా కలిసి పోలీసు శాఖకు సుదీర్ఘకాలం పాటు విశేషమైన సేవలు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని అన్నారు. అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని ఆయన కొనియాడారు. ఇంతకాలం వారు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ , ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఇతర ఏసీపీలు, ఇన్స్పెక్టర్లతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ టాప్566 సాధించిన విద్యార్థినికి అభినందనలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం లోని ప్రభుత్వ, ప్రభుత్వామోధిత పాఠశాలల విద్యార్థులు బుధవారం రోజున విద్యాశాఖ ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి వి పావని తెలిపారు. వారు మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో మొత్తం 256 మంది గాను 255 మంది పరీక్షలకు హాజరు కాగా 254 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. మండలం మొత్తం 99.60 శాతం ఫలితాలు పొందినట్లు చెప్పారు. కాగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ముల్కనూర్ మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి లో చక్కటి మార్కులతో విశేష ప్రతిభను కనబరిచారు. అలాగే చిగురుమామిడి,



రేకొండ ,బొమ్మనపల్లి, సుందరగిరి ,నవాబుపేట, ఇందుర్తి ,ముది మాణిక్యం, రామంచ ,ముల్కనూర్ గ్రామాలలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివిన విద్యార్థులు కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. మోడల్ స్కూల్ లోని 12 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులను సాధించారు. ఇందులో జి సాత్విక 566 , పి జ్యోతి 555, టి సిరివెన్నెల 550, ఎండి సుహానా 532, ఏ సాత్విక్ 532, కే సిరి 531, ఎం సాయి చరణ్ 520 , జె మధుమిత 517 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాధికారి అభినందించారు.


# ఐసిడిఎస్,ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

## పి.హెచ్.సిల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఐసిడిఎస్, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎల్.ఎం.పి సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఐసిడిఎస్, ఆరోగ్య సిబ్బంది ప్రతి గర్భిణీకి సాధారణ ప్రసవం పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యూ.డి.ఐ.డి కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. 24 గంటలు పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రేషనలైజేషన్ ద్వారా వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించారు.ఎత్తుకు తగిన బరువు లేని, అతి తక్కువ బరువు గల శిశువులను, పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సిలో చేర్పించాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభ్యమయ్యే బీపీ, షుగర్ తదితర మాత్రల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుక్రవారం సభలో అంగన్వాడి కేంద్రం వారీగా గ్రామస్తుల పూర్తి ఆరోగ్య వివరాలు సేకరించాలని, తద్వారా వారికి నిర్దిష్టమైన ఆరోగ్య సేవలు అందించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, డీసీపీఓ పర్వీన్, కోఆర్డినేటర్ సనా, సిడిపిఓలు, మెడికల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా బసవేశ్వర 892వ జయంతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఘనంగా బుధవారం నిర్వహించారు. బసవేశ్వర



చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయతుల సంఘం నాయకులు, వీరశైవ మహాసభ నేతలు,అధికారులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో పారడైస్ విద్యార్థుల విజయకేతనం

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

బుధవారం వెలువడిన పదవతరగతి ఫలితాలలో రేకుర్తిలోని పారడైజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల ఛైర్మన్ డా॥ పి. ఫాతిమా రెడ్డి తెలిపారు. అందులో పాఠశాల విద్యార్థులు లాస్య579, షాజహాద్ 572, అజయ్ 569,యాసిన్ 565,చతుర 564, మున్నజా 563 , రిత్విక 562, శ్రీమాన్ రెడ్డి560, తదితరులు అత్యధిక మార్కులు




సాధించినట్లు తెలిపారు.బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.నిరంతర పర్యవేక్షణ, చక్కటి పాఠ్యప్రణాళిక ఉత్తమ విద్య బోధనతో ఇంతటి ఘనవిజయం సాధ్యమైందని ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీణవంక మండల టాపర్ గా చల్లూరు హైస్కూల్ విద్యార్థిని

*వీణవంక, ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని ఎన్. నిఖిత 562 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలువగా, రెండవ స్థానంలో అదే హైస్కూల్ విద్యార్థి పి. సాయిబాబా 541 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచినట్లు మండల విద్యాధికారి కె. శోభారాణి తెలిపారు.

# జమ్మికుంట కాకతీయ స్కూల్ ఎస్ఎస్‌సి ఫలితాలు.. జిల్లాకే తలమానికం..

## అద్వితశ్రీకి 590 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంకు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 విద్యాసంవత్సరాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో శాస్త్రీయ కోణంలో విద్యాసంవత్సరాన్ని పూర్తి చేసారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదోవ తరగతి పరీక్ష ఫలితాలలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కాకతీయ స్కూల్ ఎప్పటి మాదిరిగానే మరోసారి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని మారబోయిన అద్వితశ్రీ 600మార్కులకు గాను 590 మార్కులు సాధించి, జిల్లా ఫస్ట్ ర్యాంకుగా మొదటి వరుసలో నిలిచింది. పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం 137 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పదోవ తరగతి పరీక్షలు రాయగా, 90శాతం మంది విద్యార్థులు 90శాతం పైబడి సాధించగా 9మంది విద్యార్థులలో 589, 587, 587, 586, 584, 584, 583, 582 మార్కులతో జిల్లాకే తలమానికంగా నిలిచారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాల ఉపాధ్యాయుల నిర్దిష్టమైన ప్రణాళికతో ఇష్టంతో కష్టపడి చదివిన తమ పాఠశాల విద్యార్థులు ఎప్పటి మాదిరిగానే మరోమారు కరీంనగర్ జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల కాకతీయ విద్యాసంస్థల




అధినేత ఆవిర్నేని సుధాకర్ ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. మారుమూల ప్రాంతంలో ఉన్న జమ్మికుంట ప్రాంత, పరిసర ప్రాంత విద్యార్థులకు రాష్ట్రస్థాయి కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ మీడియంలో గ్రామీణ విద్యార్థులను ఈ స్థాయిలో తీర్చిదిద్దడం తమకు ఎంతగానో గర్వకారణంగా ఉందని, సుధాకర్ రావు హర్షం వ్యక్తం చేసారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల కృషి, ప్రతియేట తమ కాకతీయ విద్యాసంస్థలను జిల్లాకు ఆదర్శంగా నిలుపుతున్నారని ఆయన అన్నారు. కార్పోరేట్ స్థాయి పాఠశాల ఫీజులు తీసుకోకుండా అతితక్కువ నామమాత్రపు ఫీజులు తీసుకుంటూ కార్పోరేట్ విద్యను అందిస్తున్న జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థలను 35ఏళ్లుగా ఆశీర్వదిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు, గురువులకు, మేధావివర్గాలకు, శ్రేయోభిలాషులకు అధినేత ఆవిర్నేని సుదాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం నుండి ఇంగ్లీష్ మీడియంలో సిబిఎస్ఈ పదోవ తరగతి విద్యార్థులు మరింత ప్రతిభ చాటుతారని సుధాకర్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# ఎమ్మార్వో కార్యాలయం ముందు సామాజిక కార్యకర్త అమరణ నిరహారదీక్ష..

## గంటల వ్యవధిలోనే విరమింపజేసిన సిఐ రవి

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో గల సర్వే నెంబర్ 793/ఎ, 793/బి స్మశాన వాటికకు చెందిన దారి స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేయడాన్ని అధికారులకు ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసిన స్పందన లేకపోవడంతో పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరహారదీక్ష చేపట్టారు. రెవెన్యూ అధికారుల ద్వారా సంఘటన వివరాలు తెలుసుకున్న జమ్మికుంట సిఐ వరంగంటి రవి తన సిబ్బందితో ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ రమేష్‌తో చర్చలు జరిపి సిఐ రవి, ఎమ్మార్వో రమేష్ బాబు సమక్షంలో శ్రీకాంత్‌కు నిమ్మరసం తాగించి, ఆమరణ నిరహారదీక్ష విరమింపజేసారు. స్మశాన వాటికకు వెళ్లే దారిని ప్రజా ప్రయోజనార్థం ఎప్పటిలాగే ఉపయోగించాలని, లక్షలాది రూపాయల విలువ చేసే స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసారని, అది ప్రజల సొత్తు అని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఆమరణ నిరహారదీక్షకు పునుకోవడం జరిగిందన్నారు. తహసిల్దార్ రమేష్‌బాబు, సిఐ వరంగంటి రవిలు సమస్యను పరిష్కారిస్తామని, రహదారి ప్రజలకు అందే విధంగా చూస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు ఇచ్చిన హామీ మేరకు శ్రీకాంత్ దీక్ష విరమించినట్లు ఆయన తెలిపారు. శ్రీకాంత్ దీక్షకు సామాజిక కార్యకర్త సాబిర్ అలీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొండ్ర పాపయ్యలతో పాటు పలువురు ఆయన దీక్షకు మద్దతు తెలిపారు. దీక్ష విరమణతో సమస్య సద్దుమనిగింది.




# సర్కారు బళ్లల్లో పదోవ తరగతి ఫలితాలలో మెరిసిన విద్యా కుసుమాలు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల్లో సర్కారు విద్యార్థులు ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదోవ తరగతి ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులు ఓ మెరుపు మెరిసిన విద్యా కుసుమాలుగా నిలిచారు. జమ్మికుంట మండలం కోరపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గిరవేని స్పందన 600మార్కులకు గాను 557 మార్కులు సాధించి, మండల టాపర్‌గా నిలిచింది. జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన జె ఆశ్లేష 546 మార్కులు సాధించి, రెండోవ స్థానంలో నిలువగా, జమ్మికుంట జిల్లా పరిషత్ పాఠశాలలో 361మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 345 ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాదించారు. 95.84శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. ఇల్లంటకుంట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 524 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో 516 మార్కులు సాధించి రెండోవ స్థానంలో నిలిచింది. ఇల్లందకుంట కస్తూర్బా గురుకుల పాఠశాలలో 33మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 33మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు కాగా, పాఠశాలలో 515 మార్కులు వచ్చాయి. వీణవంక మండలంలో చల్లూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎన్ నిక్షిత 600మార్కులకు గాను 562 మార్కులు సాధించగా, బి సాయిబాబా 541 మార్కులు సాధించి మండల టాపర్స్‌గా నిలిచారు. హుజూరాబాద్ మండలంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 814 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 796 మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు హాజరుకాలేకపోయారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల నుండి 243మంది విద్యార్థులు 243మంది పరీక్షలకు హజరుకాగా, 227 మంది ఉత్తీర్ణులయ్యారు. చెల్పూర్ ప్రభుత్వ పాఠశాల నుండి సిహెచ్ వర్షిత 600మార్కులకు గాను, 547మార్కులు సాధించగా, ఎన్ చందన 543 మార్కులు సాధించి మండల టాపర్స్‌గా నిలిచారు. కస్తూర్బా పాఠశాలలో 230మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. హుజూరాబాద్ జ్యోతిరావుపూలే బాలికల పాఠశాల నుండి ఆర్ సిరి 572మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, వినీత్





కుమార్, పి సాయివిఘ్నేష్‌లు 570మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల నుండి కె కార్తిక్ 572 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా, గూడూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి టి సాయిసిద్ధార్థ 558 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలో ఇష్టంతో కష్టపడి చదివి, ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ జిల్లా పరిషత్, గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాలలో విద్యా కుసుమాలుగా విరజిల్లిన పాఠశాలల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మండల విద్యాధికారులు భూపతి శ్రీనివాస్, హేమలత, శోభారాణి, కె శ్రీధర్, రాములు నాయక్‌లు అభినందనలు అందజేసారు.

# ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర 892వ జయంతి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర 892 జయంతోత్సవ కార్యక్రమాన్ని చెల్పూర్, పోతిరెడ్డిపేట గ్రామాలకు చెందిన వీర శైవ లింగాయత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె. కనకయ్య శ్రీ మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ రంజిత్ రెడ్డి, సిబ్బంది భాస్కర్, వీరశైవ లింగాయత్, కుల బాంధవులు బుట్ట గణపతి, అద్దునూరి రవీందర్, అద్దునూరి శివయ్య, అద్దునూరి జగదీష్, అద్దునూరి దేవేందర్, కుదిరే నాగరాజు, కొండూరి ఈశ్వరయ్య, పెనాల మొండయ్య, గుడ్డం రాజయ్య, చింతల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# బాలుడిపై వీధి కుక్క దాడి.. తీవ్రగాయాలు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో బుధవారం ఉదయం ఇదే గ్రామానికి చెందిన 3సంవత్సరాల బాలుడు అక్కడే ఇంటి ముందు ఆడుకుంటు ఉండగా, వీధి కుక్క ఒక్కసారి పైనబడి దాడిచేయడంతో తీవ్రగాయాలపాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడ్డ బాలుడు ఇదే గ్రామానికి చెందిన రామంచ అయాన్ అని గ్రామస్తులు తెలిపారు. దారిన వెళ్తున్న వారు కుక్కను బెదిరించి బాలుడిని కాపాడారు. తీవ్ర గాయాలపాలైన బాలుడిని హుటాహుటిన హుజూరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రథమ చికిత్స అందించగా, ఆసుపత్రి వైద్యులు వరంగల్‌లోని ఎంజిఎం హాస్పిటల్‌కు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామాలలో వీధి కుక్కలు విపరీతంగా తిరుగుతున్నాయని, ఒంటిరిగా చిన్న పిల్లలు బయటకు వెళ్తే, మీద పడి కరుస్తున్నాయని అధికారులు చొరవ తీసుకుని, వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చేపట్టాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

# భవన నిర్మాణ రంగంలో ఆధునిక మార్పులు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతూ భవన నిర్మాణ రంగంలో అనేక మార్పులు వచ్చాయని, అందులో భాగంగా ఈ రంగంలో డ్రోన్లను ఉపయోగిస్తున్నారని వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. సుజిత్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూరాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక కంప్యూటర్ అనుసంధానంతో నడిచే పరికరాలను సివిల్ ఇంజినీరింగ్ లో డిజైన్ కు, సర్వేయింగ్ కు ఉపయోగిస్తున్నారని, భవన నిర్మాణ రంగంలో ఉపయోగిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానం అధ్యయనం చేయాలని, వీటితో ప్రాజెక్టు వర్క్ లు చేయాలని అన్నారు. అనంతరం కిట్స్ డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వారి సహాయముతో కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో డ్రోన్ శిక్షణ శిబిరము భవిష్యత్తులో నిర్వహించబడుతుందని, అందుకు సంబంధించిన పరికరాలు కళాశాలకు చేరుకున్నాయని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో లెక్కలేనన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటికి సంబంధించిన పరిజ్ఞానం పట్ల అవగాహన ఉంటే చాలని, ఆఫీసులో కేక్ ప్రాజెక్టు నిర్మాణముల వద్ద పనిచేయుటకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విభాగము మానవ సమాజానికి నాగరికత నేర్పిన విభాగమని, ఇల్లు కట్టుట అని అన్నారు. ఈ సెమినార్ లో డాక్టర్ అనిల్, డి. మనోజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# సమాజం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమే

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**-ఉద్యోగ విరమణ పొందిన పోలీసు ఘనంగా సత్కరించిన సిపి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం)



తన కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ బుధవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి.కమలాకర్, ఎఆర్ ఎస్ఐ ఎం.నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్.సుందర్ రావులను సిపి పూలమాలలు వేసి, శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొవడంతోపాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్, పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతోపాటు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**రామగుండం కమిషనరేట్‌లో నెలవారి నేర సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించి ప్రజల ప్రాణాలు కాపాడుటకు, ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో సిపి అంబర్ కిషోర్ కమిషనరేట్ కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. డిసిపిలు, అడిషనల్ డిసిపి అడ్మిన్, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు ఈ సమావేశంలో పాల్గొన్నరు. సిపి ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, మొుద్కలెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిధంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై



పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల ఎసిపి ఆర్. ప్రకాష్, పెద్దపలిపెసిపి జి.కృష్ణ, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, ఎసిపి మల్లారెడ్డి, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, సిఐలు, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## దేశ వ్యాప్త సమ్మెను రైల్వే కార్మికులు విజయవంతం చేయాలి

**-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెలో రైల్వే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె క్యాంపెయిన్‌లో భాగంగా రామగుండం రైల్వే డిపో వద్ద బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ!! 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మెలో రైల్వే కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగులు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం సిద్ధపడిరదని, లేబర్ కోడ్లు అమలులోకి వస్తే కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. 4 లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని తదితర డిమాండ్లతో మే 20న జరిగే దేశవ్యాప్తలో రైల్వేలోని అన్ని విభాగాల కార్మికులు, ఉద్యగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, సాయి, రవి, సంతోష్, సతీష్, అమృత, విజయ్, రేణుక, పద్మ పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో 219 శాతం బొగ్గు ఉత్పత్తి జిఎం బి.వెంకటయ్య వెల్లడి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగంరేణి ఆర్జీ 2లో ఏప్రిల్ మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 2,28,400 టన్నులకు గాను 4,99,990 టన్నులతో 219 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జిఎం బి.వెంకటయ్య తెలిపారు. బుధవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలను వెల్లడిరచారు. ఓబి వెలికితీతలో 55,00,000 క్యుబిక్ మీటర్ల గాను 60,41,495 క్యూబిక్ మీటర్లతో 110శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. ఈ నెలలో ఓసిపి3 సిహెచ్‌పి నుంచి 8,95,936 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో బొగ్గ ఉత్పత్తిని రక్షణతో చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఎజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో!! ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి

కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త:





శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాలలో 564 మార్కులతో మండల మొదటి ర్యాంకర్‌గా సహస్ర వర్షిని 563 మార్కులతో రెండవ ర్యాంకర్ గా కావ్య నిలిచింది మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మండల విద్యాధికారి మహేష్ అభినందించారు

## వివక్ష చూపిస్తే చట్టం ప్రకారం చర్యలు

**తహసిల్దార్ బషీరుద్దీన్**

ప్రభాతవార్త-ఎలిగేడు:

మాది పెద్ద కులం మీది చిన్న కులం అనే కుల వివక్ష ఎవరైనా చూపిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎలిగేడు తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కర రావులు అన్నారు బుధవారం ఎలిగేడు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎవరైనా మీపై కుల వివక్ష చూపిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు అందరూ ఐక్యంగా ఉండి గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య ఆర్ఐ జయలక్ష్మి ృ పంచాయతీ కార్యదర్శి అంజలి అంబేడ్కర్ సంఘం ప్రెసిడెంట్ కవ్వంపల్లి చంద్రయ్య కవ్వం పెళ్లి దుర్గయ్య సాయి అంగన్వాడి కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు



## 8 లోపు ఆడిట్ నిర్వహణకు దరఖాస్తులు సమర్పించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని మున్సిపల్ రికార్డుల ఆడిట్ నిర్వహణకు ఆసక్తి గల ఆడిటర్లు మే 8 లోపు దరఖాస్తులు సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న రామగుండం నగరపాలక సంస్థతోపాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సి పాలిటీలలోని ఏరియా లెవెల్ ఫెడరేషన్, టౌన్ లెవెల్ ఫెడరేషన్‌కు సంబంధించిన రికార్డులను ఆడిట్ చేయడానికి ఆసక్తి అర్హత అనుభవం కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆడిటర్లు పూర్తి వివరాలతోపాటు తగిన ధ్రువీకరణ పత్రాలను జతచేస్తూ దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆడిట్ నిర్వహణకు ఆసక్తి అర్హత కలిగిన ఆడిటర్లు తమ దరఖాస్తులను పథక సంచాలకులు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ వారి కార్యాలయంలో మే 08 లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు చరవాణి నెంబర్ 6304894940 నందు సంప్రదించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉద్యోగమేళాలో ఎంపికైన 13 మంది విద్యార్థిని,విద్యార్థులు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున ఎంఎస్ఎన్ ల్యాబ్ రిటరిస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉద్యోగమేళా లో ఎంపీసీ,బైపిసి విద్యార్థినీ, విద్యార్థులు 13 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ టి.విశ్వప్రసాద్ తెలిపారు.వారితో పాటు గా అధ్యాపకులు వి.మహేందర్,శేఖర్,నిజాముద్దీన్ లు ఉన్నారు.



చొప్పదండి వార్త



# ఎస్ఎస్సి ఫలితాలలలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా నాల్గవ స్థానం

**జిల్లాలో విద్యార్థులు 11849 మంది**
**ఉత్తీర్ణత ససాదించిన విద్యార్థులు 11,636 మంది**
**మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత 98.20శాతం**
**బాలికలు 98.74శాతం,**
**బాలురు 97.67శాతం**
**పకడ్బందీగా ఎస్ఎస్ సి యాక్షన్ ప్లాన్ అమలు**
**విద్యార్థులను ఏ బి సి గ్రూపులుగా విభజన**
**జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పలుమార్లు సమావేశాలు**
**విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు**
**జిల్లా కలెక్టర్ సే పంచ సూత్రాల కరపత్రాలు**
**విద్యార్థులకు అందజేత**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త.*

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతిలో విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించడానికి ప్రవేశపెట్టిన యాక్షన్ ప్లాను అమలు పకడ్బందీగా చేయడంతో పాటు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అదనప కలెక్టర్ బిఎస్ లత జిల్లా విద్యాధికారి రాము ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం తోనే రాష్ట్రంలో 10వ తరగతి ఉత్తీర్ణతలో జగిత్యాల జిల్లా నాలుగవ స్థానం సాధించింది.కాగా జగిత్యాల జిల్లా లో, ఎస్ఎస్సి పరీక్షలకు 2024 25 సంవత్సరానికి మొత్తం విద్యార్థులు 11849 బాలురు 5962, బాలికలు 5887 మంది విద్యార్థులు హాజరవగా అందులో 11636 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు బాలురు 5823 97.67 శాతం బాలికలు 5813 98.74 శాతం రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లా మొత్తంగా 98.20 శాతం తో నాలుగవ స్థానంలో నిలిచింది. దీనికి కృషి చేసినటువంటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సిబ్బంది అందరికీ కూడా జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మాట్లాడుతూ మండల విద్యాధికారులకు, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, విద్యాశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ ఇదే విధంగా రాబోవు సంవత్సరంలో కూడా విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరినారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వివరిస్తూ క్రింది కార్యాచరణ ద్వారా నే ఈ ఫలితాలు సాధించామని తెలుపుతూ:రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ కమిషనర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆర్జేడీ వరంగల్ ఆదేశాల ప్రకారం ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్లో ఉన్నటువంటి కార్యాచరణను అమలు చేస్తూ అన్ని పాఠశాలల్లో విద్యా సంవత్సరం ఆరంభం నుండే పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపునట్లు డీఈఓ జగిత్యాల ఆధ్వర్యంలో ఎంఈఓ లకు , స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు, ఉన్నత పాఠశాలల హెచ్ఎం లందరికీ పలుమార్లు వర్చువల్ మీటింగ్ ద్వారా ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తూ సూచనలు సలహాలు ఇవ్వనైనది .విద్యార్థులు అందరిని ఏ ,బి, సి గ్రూపులుగా చేసి వారిలో తక్కువ పర్ఫామెన్స్ ఉన్నటువంటి విద్యార్థులకు ప్రత్యేకంగా ఉపాధ్యాయుల దత్తత ఇచ్చి వారిని ఉత్తీర్ణులయేలా యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయించటం జరిగింది.ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని ఉన్నత పాఠశాలల్లో ఉదయం పూట సాయంత్రం పూటలలో ఎస్ఎస్సి విద్యార్థులకై ప్రత్యేక తరగతులో అభ్యసన సాధన పై తరగతులు నిర్వహించబడినవి. ఎస్ఎస్సి ప్రణాళికకు అనుగుణంగా ఒక రోజు చదివించటం , మరుసటి రోజు అదే అంశాలపై పరీక్షలు నిర్వహించటం వారాంతంలో వారాంతం పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థులందరికీ సబ్జెక్టుల వారిగా గ్రాండ్ టెస్టులు మూడు(3) అందులో రెండు స్పెషల్ టెస్టులు , ఒకటి సెట్ పేపర్ 2 మరియు ప్రీఫైనల్ పరీక్షలు కూడా నిర్వహించి విద్యార్థులందరినీ పరీక్షలలో ఉత్తీర్ణతలు సాధించే విధంగా ప్రిపేర్ చేయనైనది. జిల్లా కలెక్టర్ చే సంబంధిత ఎంఈఓ లకు ,స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు ,ఉన్నత పాఠశాలల హెచ్ఎం లకు ప్రత్యేకంగా ఐడిఓసి జగిత్యాల కలెక్టరేట్ నందు పలుమార్లు సమావేశాలు నిర్వహించి తక్కువ పర్ఫామెన్స్ ఉన్న విద్యార్థులకై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి రెమెడియల్టీచింగ్ పద్ధతుల మరియు ప్రత్యేక బోధన పద్ధతుల ద్వారా నిర్వహించేలా చర్యలు తీసుకోవటం అదేవిధంగా పాఠశాలల్లో ఉన్న ఐఎఫ్పి ల వినియోగం తప్పనిసరిగా ఉండేలా చూడాలని ప్రత్యేక కార్యాచరణ అమలు చేసేలా అందరికీ ఆదేశాలు ఇచ్చి పాటించేలా చర్యలు తీసుకోవడం జరిగింది ఎస్ఎస్సి విద్యార్థుల కోసం జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ వర్చువల్ మీటింగ్ ద్వారా నేరుగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ పరీక్షల సన్నద్ధతను కలిగిస్తూ సందేహాలకు తావు లేకుండా విద్యార్థులందరికీ ప్రోత్సాహం ఇవ్వటం జరిగింది. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్ఎస్సి విద్యార్థులకై ప్రత్యేకంగా తయారు చేసిన "ప్రశంసా పత్రము "పంచ సూత్రాలు అనే కరపత్రాలను ప్రతి విద్యార్థికి అందజేసి విజయం సాధించునట్లు వారిలో పరీక్ష భయాన్ని పోగొట్టి ఉత్తమ ఫలితాలకై మార్గదర్శనం చేయటం జరిగింది.ఎస్ఎస్సి విద్యార్థులకు తొలిసారిగా జిల్లాలో సబ్జెక్టు వారిగా విషయ పరిజ్ఞానం ఉన్నటువంటి ఉపాధ్యాయులచే ఏమైనా సందేహాలున్న వాటిని వృత్తి కోసం సలహాల కోసం ప్రత్యేకంగా చరవాణి ద్వారా పోన్ ఇన్ ప్రోగ్రాము నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇవ్వనైనది.ఎస్ఎస్సి విద్యార్థుల తరగతులను ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను ఎప్పటికప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారులు పదేపదే పాఠశాలలను సందర్శిస్తూ విద్యార్థుల్లో ఉపాధ్యాయుల్లో ప్రోత్సాహాన్ని నింపుతూ తగు సూచనలు సలహాలు అందిస్తూ విజయం సాధించేందుకు కృషి చేయడం జరిగింది.ఎస్ఎస్సి విద్యార్థులకై ప్రత్యేకంగా రెండు మూడు మండలాలను కలుపుతూ ఒకే వేదికపై తీసుకువచ్చి మోటివేషనల్ క్లాసెస్ జయీభవ విజయీభవ లాంటి తరగతులను ఇవ్వడం జరిగింది. తద్వారా ఎస్ఎస్సి ఉత్తీర్ణత శాతం పెరుగునట్లు విద్యార్థులు పరీక్షలు అంటే భయం లేకుండా వారిలో ధైర్యాన్ని నింపేలా చర్యలు తీసుకోవడంతోనే 10వ తరగతి పరీక్షల లో విద్యార్థులు రాష్ట్రంలో జగిత్యాల జిల్లా నాలుగో ర్యాంకు సాధించారు. దీంతో జిల్లా ప్రజలు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్కు జిల్లా విద్యాధికారి రాము కు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతున్నారు

## మల్యాల మండలంలో టెన్త్ లో 99,29 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండలంలో టెన్త్ పరీక్షా ఫలితాలలో 99,29 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి జయసింహారావు తెలిపారు, మండల వ్యాప్తంగా 564 మంది పరీక్ష రాయగా, 560 మంది విద్యార్థులు పాస్ అయినట్లు, మండలంలో నూక పల్లి మోడల్ స్కూల్ కు చెందిన శివ ప్రియ అనే విద్యార్థి 579 అత్యధిక మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, కస్తూర్బా పాఠశాలకు చెందిన అలేఖ్య 573 మార్కులు తో ద్వితీ య స్థానం, తాటిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన ఆరాధన, మేఘన 572 మార్కులతో మూడవ స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు, కాగా మోడల్ స్కూల్, కస్తూర్బా, పోతారం, రామన్నపేట హై స్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఆయన వివరించారు,

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు తాడిపర్తి జీవన్ రెడ్డి

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*



జగిత్యాల మండలం రూరల్ మోతె గ్రామంలో ఆటో డ్రైవర్ జలందర్ మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట జగిత్యాల అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాముల గంగాధర్ తదితర నాయకులు ఉన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో రాయపర్తి సోషల్ వెల్ఫేర్ విజయకేతనం

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30*

100!! ఫలితాలను సాధించిన విద్యార్థులు.విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం. రాయపర్తి: ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలలో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత మాట్లాడుతూ పాఠశాలల్లోని 80 మంది విద్యార్థినీలకు గాను 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణత 100!! ఫలితాలను పొందారు. పదవ తరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను జీ వైశాలి 546 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. జి వైష్ణవి 541/600, పి వైష్ణవి 540/600, బి.సనశ్రీ 535/600 .డి వర్షిని తేజ 533/600, కే వైష్ణవి 528/600 మార్కులు సాధించి పాఠశాలకు టాపర్లుగా నిలిచారు. దీంతోపాటు 500 మార్కులకు పైగా 24. మంది విద్యార్థులు ఫలితాలను సాధించారన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 100!! ఫలితాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత అభినందనలు తెలియజేశారు.

## ఎస్ఎస్సి లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

*ఐనవోలు,ప్రభాతవార్త*

పదవ తరగతి ఫలితాల్లో ఐనవోలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాయ విద్యార్థినిలు ఎన్.సిరి 569 /600,బి. శ్రీనిధి 549/600, జీ.ప్రణవి 537/600, డి.రశ్మిత 523/600 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీ సర్ కోటగిరి సునీత బుధవారం తెలిపారు.కాగా పాఠశాల మొత్తంలో సగానికి పైగా విద్యార్థులు 500 మార్కులు సాధించినట్లు పేర్కొ న్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ సునీతతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

## పది ఫలితాల్లో శారదా విద్యార్థుల ప్రభంజనం

*పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త)*



పదవ తరగతి ఫలితాలలో పరకాల పట్టణానికి చెందిన శారద గురుకుల విద్యాలయం ఉన్నతపాఠశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. 100కు 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా శారదా గురుకుల విద్యాలయం పాఠశాల నిలిచింది. కోనూరు వర్షిత 580, మార్క మంజునాథ్ 570, తోట వైష్ణవి 565, గ్నడ్డ శ్రావణ్ కుమార్ 556, ఇప్ప సాయి చరణ్ 548, రావుల రణధీర్ 548 మార్కులు సాధించారు. మరో 60 మంది 500 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్క సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సన్మానించి ,అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నిరంతర శ్రమ, సరైన ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరిపించడం వల్లనే నెంబర్ వన్ పాఠశాలగా నిలవడం జరిగిందని తెలిపారు.ఇలాగే ప్రతి ఏటా విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు మెరుగైన ఫలితాలు సాధిస్తూ తమకు తామే సాటిగా నిలబడుతున్నామని చెప్పారు.విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థులు.

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*



జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల లో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల లో నక్క జయంత్ శెట్టి మనోజ్ కుమార్ తమ ప్రతిభ ను చాటారు పాఠశాలలో 100!! శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు శేష చలపతి తెలిపారు విద్యార్థుల ఫలితాల పట్ల ఉపాధ్యాయులు వీరిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజసాగర్ చరణ్ శ్రీధర్ రవి దుబ్బయ్య రాజేశ్వరి అక్బరి రాజు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు

*ప్రభాతవార్త హన్మకొండ( విద్యా విభాగం) ఏప్రిల్ 30 :*

ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి విద్యార్థులు 83.33!! ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ ఒక ప్రాకటన లో తెలిపారు. బాలికల్లో 90.9!!, బాలురలో 76.9!! ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పాఠశాల విద్యార్థిని గుర్రం నందిని ప్రథమ స్థానం (522/ 600 ) పుల్యాల శిరోమణి ద్వితీయ స్థానం (466/600) సాధించారని తెలిపారు. కుమారి నందినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు

# వేగవంతంగా యాసంగి పంట కొనుగోలు చేపట్టాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:



వేగవంతంగా యాసంగి పంట కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్.చౌహాన్‌లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 202425 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్ అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షి ంచాలని, అత్యధికంగా రైస్ మిల్లులు ప్రభుత్వ పరిధిలోనే ధాన్యం ప్రాధాన్యతతో బిల్డింగ్ చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డిఎస్ఓ రాజేందర్, డిఆర్‌డిఓ కాళిందిని, సంబంధిత అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరం

- కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి

కొనరావుపేట, ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో బుధవారం పోలీస్ మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అక్రమ దందాలు, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సిసి కెమరాల ఏర్పాటు, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు



చెరువులు, వాగులలో ఈత నేర్చుకోవడానికి వెళ్తుంటారని, ఆ సమయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# చందుర్తి సహకార సంఘానికి చేరిన 51 ఎంక్వయిరీ నివేదికలు

అత్యవసర సమావేశమైన పాలకవర్గం

చందుర్తి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు చెల్లించినప్పటికీ అట్టి రుణాలలో అవకతవకలు జరిగాయని వీటన్నిటిపై నెల రోజుల పాటు 51 ఎంక్వయిరీ నిర్వహిం చారు. విచారణ నివేదికలు సహకార సంఘ కార్యాలయానికి చేరడంతో సంబంధిత కాపీలను సహకార సంఘం సీఈఓ శ్రీ వర్ధన్ రైతులకు అందజేశారు. సహకార సంఘ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం డైరెక్టర్లు సమావేశమయ్యారు. సహకార సంఘంలో రైతుల రుణాలు అప్పటి సీఈఓ గంగారెడ్డి సొంతానికి వాడుకున్నట్లు విచారణలో వెల్లడైంది. రైతులకు సంబంధించిన రుణాలు కోటి మూడు లక్షలు అప్పటి సీఈఓ గంగారెడ్డి చెల్లించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. 51 ఎంక్వయిరీ కి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా సహకార అధికారి కి ఫిర్యాదు చేయవచ్చని సీఈవో శ్రీ వర్ధన్ తెలిపారు. అలాగే గతంలో కొంతమంది తీసుకున్న 65 లక్షల వ్యక్తిగత రుణాలు, ఎల్ టీ రుణాలు అప్పటి పాలకవర్గం, ప్రస్తుత పాలకవర్గం కలిసి రికవరీ చేయాలని జిల్లా అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో సెక్టార్ 3 సింగరేణి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

పది ఫలితాలలో సెక్టార్ 3 సింగరేణి హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 65మంది విద్యార్థులు హాజరు కాగా, 64 మంది ఉత్తీర్ణత సాధించారు. బి.అక్షర 556, బి.పవన్ 526, ఈ.హర్ష 525 మార్కులు సాధించారు. 12 మంది విద్యార్థులు 500 పైచిలుకు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య తన ఛాంబర్‌లో బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమం ఎస్ఓటూ జీఎం ఎం.రాముడు, పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం (పర్సనల్) అండ్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, పాఠశాల హెడమాస్టర్ సుందర్ రావు, ఉపాధ్యాయులున్నారు.



# ఎస్ఎస్‌సి ఫలితాల్లో ఖని విద్యార్థుల ప్రతిభ

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎస్ఎస్‌సి ఫలితాల్లో పట్టణంలోని కృష్ణవేణి, విశ్వభారతి విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. గోదావరిఖనిలోని కృష్ణవేణి విద్యా సంస్థ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు 2డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 578, 571, 568, 568, 550 మార్కులు 20 మంది విద్యార్థులు సాధించారని, 500 నుంచి 549 లోపు 78 మంది విద్యార్థులు, 450 నుంచి 499 లోపు 53 మంది విద్యార్థులు, 400 నుంచి 449లోపు 19 మంది విద్యార్థులు మా ర్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, రామకృష్ణ,సత్యనారాయణ,శైలజ,ఉపాధ్యా యుల బృందం ను ఆయన అభినందించారు. అదేవిధంగా ఎన్టీపీసీలోని విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు వి.చరణ్ 564, ఈ.రాజ్‌కుమార్ 559, కావ్య 558, సహిష్ణ 557, ఎల్.వర్ధన్ 556, బి.నాగధీరాజ్ 552, ఎం.బాలకృష్ణ రెడ్డి 527 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యా సంస్థల చైర్మన్ యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ అభినందించారు.

వేములవాడ వార్త

## 10వ తరగతి ఫలితాలలో 96.7 శాతం ఉత్తీర్ణత

చందుర్తి ఏప్రిల్ 30 ప్రభాత వార్త:



చందుర్తి మండలంలోని పదవ తరగతి పరీక్షలకు 245 మంది విద్యార్థులు హాజరుకాగా 238 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 96.7 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు మండల విద్యాధికారి వినయ్ కుమార్ బుధవారం తెలిపారు. మండలంలోని 10 పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 4 ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండల కేంద్రంలోని కేజీబీవీ 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. మూడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వైశాలి అనే విద్యార్థిని 568 మార్కులతో మండల టాపర్ గా నిలువగా మల్యాల చెందిన అనిరుద్ అనే విద్యార్థి 565 మార్కులు, సనుగుల కు చెందిన ఏం.అక్షయ అనే విద్యార్థి ని 557 మార్కులతో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవగా విద్యార్థులను మండల విద్యాధికారి వినయ్ కుమార్ అభినందించారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో మార్గదర్శి విద్యార్థుల ప్రభంజనం

- విద్యార్థులను అభినందించిన ఎస్పీ మహేష్ బిగితే

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మార్గదర్శి విద్యార్థులు బుధవారం విడుదలైన పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. జిల్లా ర్యాంక్‌తోపాటు మండలంలో మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఎస్ఎస్‌సి ఫలితాల్లో గుండ కారుణ్య 563, పరకాల అలేఖ్య 542, ఇరుమల్ల జశ్వంత్ 540, పుంద్ర సుభాంత్ 535 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మండల చిరంజీవి ఉన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత

ఓదెల టాపర్లకు కృతజ్ఞతలు తెలిపిన ఎంఈఓ వై రమేష్

ఓదెల ప్రభాతవార్త:







ఓదెల మండలంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు 7 ఉండగా అందులో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100!! ఉత్తీర్ణులు అయినట్లు ఎంఈఓ వై రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులకు రమేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు అదేవిధంగా మంచి మార్కులతో ప్రతి పాఠశాలలో 100!! ఉత్తీర్ణులై విజయాన్ని అందుకున్న విద్యార్థులకు నిబద్ధతతో విద్యను అందించిన ఉపాధ్యాయులకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఎంఆర్సి సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే ఓదెల మండల టాపర్లు 1వ ర్యాంక్ బుద్దే తన్మయి 561/ 600 తెలంగాణ మోడల్ స్కూల్ 2వ ర్యాంక్ పరిశే అభిజ్ఞ 556/600 తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెల .3వ ర్యాంకు ఎం ప్రహర్షని 548 బై 600 జడ్పిహెచ్ఎస్ కనపర్తి ఓదెల మండలం మొదటి 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎంఈఓ వై రమేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు

# విజయకేతనం ఎగురవేసిన గాయత్రి విద్యార్థులు

### పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పది ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. బుధవారం విడుదలైన పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పది ఫలితాల్లో ఉప్పు వైష్ణవి 572, బొజ్జ అక్షర 557, బొంకూరి విష్ణు 542, మారం శ్రావ్య 542, శిఫానా అంజుమ్ 537, చింతల లక్ష్మి శ్రీ 535, గంట సందీప్ 534, గాండ్ల అనురాగ్ 512, కంచి శివ సాయి 504 మార్కులు సాధించిడమే కాకుండా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఒక పటిష్టమైన ప్రణాళికతో, నిరంతరం వివిధ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం మూలంగానే ఈ రోజు అద్భుత ఫలితాలను సాధించడం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం విద్యార్థుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు రజియుద్దీన్, మహేష్, సృజన, రిజ్వాన్, లింగేశ్వర్ పాల్గొన్నారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 202425 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి



వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ జితేంద్రప్రసాద్. డీఎస్ఓ జితేందర్ రెడ్డి ఆర్డీవో మధుసూదన్ డి ఆర్ డి ఓ రఘువరన్ మరియు సంబంధిత అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

### ఎలిగేడు మండల టాపర్‌గా కోడూరు సాహిత్య

ప్రభాతవార్త ఎలిగేడు:







మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను బుధవారం ప్రభుత్వం ప్రకటించడంతో ఎలిగేడు ధూళికట్ట సుల్తాన్పూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన కోడూరి సాహిత్య 549 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు సుల్తాన్పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని ఇజ్జగిరి ప్రణవి 516 మార్కులతో రెండో స్థానం సాధించారు ధూళికట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాల రామ్ చరణ్ 509 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఫలితాలు సాధించడం పట్ల మండల విద్యాధికారి నరేంద్ర చారి హర్షం వ్యక్తం చేశారు పదవ తరగతి పరీక్షల్లో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు 100శాతం ఉత్తీర్ణులైనందుకు ఎలిగేడు కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్రావు దూళికట్ట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బిజిలి సదయ్య లు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు

## శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి

### ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్

ముత్తారం, ప్రభాతవార్త:

సమాజంలో శాంతి భద్రతలకు ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ అన్నారు. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం సిసిపి (కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం)ను నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమ, నిబంధనలు, డయల్ 100, 1930 గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో గంజాయి, గుడుంబా, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాలపై ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో ప్రసవించిన మండల వైద్యాధికారి సతీమణి

ముత్తారం, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సతీమణి దివ్య బుధవారం ప్రసవించారు. మొదటి కాన్పులో నెలలు నిండటంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెను అడ్మిట్ చేయించారు. ఈ మేరకు వైద్యులు ఆమెకు ఆపరేషన్ నిర్వహించగా, పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రభుత్వ మండల వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే తన భార్యకు డెలివరీ చేయించడంతో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావును పలువురు అభినందించారు. ఎంసిహెచ్ ఆసుపత్రిలో అన్ని వసతులతో కూడిన వైద్యం అందేలా చేస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారికి ఈ సందర్భంగా కృతజ్ఞలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని, ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. బుధవారం పది ఫలితాలు విడుదులవ్వగా కెజిబివి ముత్తారం విద్యార్థి కె.శ్రీవైష్ణవి 557 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా దరియాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన ఎల్.స్వాతి 547, ముత్తారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎం.ఇంద్రాణి 529, లక్కారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎ.సంయుక్త 521 మార్కులు, ఓడేడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎం.చైతన్య 520, అడవ శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎం.రాంచరణ్ 509మార్కులు సాధించారు. మండలంలో మొత్తం 183 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయగా 175 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం 96శాతం ప్రభుత్వ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మంథని వార్త

## పదవ తరగతి ఫలితాల్లో మంథని కాకతీయ స్కూల్ ప్రభంజనం

మంథని రూరల్, ప్రభాతవార్త:



పదవ తరగతి ఫలితాలలో మంథని కాకతీయ హైస్కూల్ ప్రభంజనం సృష్టించింది. బుధవారం వెలుబడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాలలో మొత్తము 42 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారు. ఈ ఫలితాలలో దుర్గం త్రేక్ష 600 మార్కులకు గాను 579 మార్కులు సాధించి మండలంలోని టాపర్గా నిలిచింది. భాసాని సిరి వర్షిని 567 మార్కులు సాధించి పాఠశాలలో రెండవ ర్యాంకు సాధించింది. పాఠశాల ఫలితాల్లో 500 కు పైగా 22 మంది విద్యార్థులు మార్కులను సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన దుర్గం త్రేక్షకు భాసాని శ్రీ వర్షిని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి అభినందించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి మంథని మండలంలో కాకతీయ పాఠశాల టాపర్గా నిలుస్తూ ఉంది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి, డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి. శ్రావణ్ రెడ్డి. స్రవంతి, పావనీలు అభినందించారు.

## కల్వచర్లలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

రామగిరి ప్రభాతవార్త:




రామగిరి మండలం ఉమ్మడి కల్వచర్లలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు జై బాపుజై భీమ్‌జై సంవిధాన్ కార్యక్రమం రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా కల్వచర్ల మెయిన్ రోడ్డు నుండి కురుమపల్లె మీదుగా లొంకకేసారం వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాం గాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి ఫూలే వంటి మహానుభావుల చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య, వీరగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగిరి మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా భాగస్వామ్యమై పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ జడ్పీటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీలు ఆరెల్లి దేవక్క కొమరయ్య, కొరుకొప్పుల నీరజా తులసీరామ్ గౌడ్, రామగిరి మండల ఓబిసి అధ్యక్షులు బండారు సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షుడు ముచ్చకుర్తి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, కొట్టే సందీప్, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, కాటం సత్యం, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, నాయకులు పెద్ది సమ్మయ్య, మట్ట రాజ్ కుమార్, పుల్లెల కొమరయ్యలతోపాటు ఉమ్మడి కల్వచర్ల కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, నాంసాని సందీప్ యాదవ్,ఆసం రాజు, మేకల మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి, ప్రభాతవార్త : బుధవారం వెలువరించిన పదో తరగతి ఫలితాల లో మండలంలోని అన్ని పాఠశాలలోని విద్యార్థులు 453 మంది పరీక్షలకు హాజరవ్వగా 452 మంది ఉతీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ స్కూల్ ,ఏంజెపి (పెగడపెల్లి)వంద శాతం,కేజీబీవి 98 శాతం పలితాలు సాధించారని మండల విద్యాధికారి జమునాదేవి తెలిపారు. మండలం లోని పాఠశాలలో ని మోడల్ స్కూల్ విద్యార్థులు ఎనగందుల వర్షిని 586,సట్టా అక్షి త 566,జాసియ బేగం 560,అనిశ్విక్ 555,సైన్ల శ్రేష్ణ 553, ఎం జె పి (పెగడపల్లి) బాలికల పాఠ శాలకు చెందిన ఎన్. వైరోనికా 572 రాష్ట్ర,జిల్లా స్థాయి మార్కులు సాధించారు.46 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించి మోడల్ స్కూల్ ఖ్యాతిని క్యాతిని రాష్ట్రస్థాయిలో చాటారని ప్రిన్సిపల్ సుంకరి రవి అన్నారు.ప్రణాళిక బద్ధమైన పర్యవేక్షణ, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం, ప్రత్యేక తరగతుల నిర్వహణ ద్వారా వంద శాతం ఫలితాలు సాధించామని రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు తోడ్పాటునందించిన తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు




తెలిపారు.ఈ ఫలితాలు ప్రభుత్వ స్కూళ్లపై తల్లిదండ్రులకు మంచి నమ్మకం కలిగిస్తుందని ఎంఇ వో ఆశా భావం వ్యక్తం చేశారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఎంఇవో జమునాదేవి ,ప్రిన్సి పల్ సుంకరి రవి లు ఘనంగా సన్మానించారు.

## పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

ధర్మపురి,ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థి మనోజ్ కుమార్ ఎస్ఎస్సి పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి పలువురి ప్రశంసలు పొందుతున్నాడు ఉమ్మడి వెల్గటూర్ మండలంలోనే 560/600 అత్యధిక మార్కులు సాధించిన కె. మనోజ్ కుమార్ కు, ఈ సందర్భంగా అక్షర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఆశిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి , ఉపాధ్యాయులు. పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### చిన్ననాటి స్మృతులను పంచుకున్న పూర్వ విద్యార్థులు

పెగడపల్లి , ప్రభాతవార్త:



మండలం కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995 96 సంవత్స రంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని కరీంనగర్ శ్వేత హోటల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ 30 సంవత్స రాలు ఎక్కడెక్కడో స్థిరపడి ఉన్న వారంతా ఒకే చోట కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవిత స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికను అందించారు.

## పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

ఎస్ ఐ సతీష్ గొల్లపల్లి, ప్రభాతవార్త :



సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ చిర్ర సతీష్ అన్నారు.గొల్లపల్లి మండలం లోని బొంకూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్స వం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు ఎలాంటి వివక్షకు చోటివ్వకుండా సోదరభావంతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జీవన్, పంచాయతీ కార్యదర్శి కనకలక్షి ్మ, మాజి ప్రజా ప్రతినిధులు,దళిత సంఘాల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో మెరిసిన ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులు

ఎండపల్లి , ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఎస్సెస్సి పరీక్షా ఫలితాలలో ఎండపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో చదువుతూ పరీక్ష రాసిన 14 మంది విద్యార్థులకు గాను 14 మంది ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఉత్తీర్ణతగా నిలిచారని వసతి గృహ సంక్షేమ అధికారి మహమ్మద్ అఫ్సర్ ఒక ప్రకటనలో తెలిపారు.కాగా ప్రైవేటు పాఠశాలకు దీటుగా పేద విద్యార్థులకు విద్యానందిస్తూ అన్ని రకాలుగా, విద్యార్థుల సంరక్షణలో, అన్నీ తానై సంక్షేమంలో దూసుకు వెళ్తున్న ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని, వసతి గృహ విద్యార్థుల్ని, ఉత్తీర్ణత కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిని పలువురు అభినందిస్తున్నారు.

## ఎస్సెస్సి ఫలితాల్లో మెరిసిన అక్షర పాఠశాల ఆణిముత్యం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థి మనోజ్ కుమార్ ఎస్ఎస్సి పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి పలువురి ప్రశంసలు పొందుతున్నాడు ఉమ్మడి వెల్గటూర్ మండలంలోనే 460/600 అత్యధిక మార్కులు సాధించిన కె. మనోజ్ కుమార్ కు,ఈ సందర్భంగా అక్షర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఆశిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి , ఉపాధ్యాయులు. పలువురు అభినందనలు తెలుపుతున్నారు

## భూభారతి చట్టం గురించి ఈనెల 2న అవగాహన సమావేశం

ధర్మపురి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం గురించి ధర్మపురి పట్టణంలో ఈ నెల 2న సమావేశం నిర్వహించడం జరుగు తుందని స్థానిక తహసిల్దార్ కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ లు ఇట్టి సమావేశానికి హాజరవుతారని తెలిపారు. స్థానిక ఎస్ హెచ్ గార్డెన్ లో ఉదయం 10 గం.లకు నిర్వహించనున్న సమావేశానికి రైతులు హాజరుకావాలని సూచించారు.

## పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభంజనం

బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోగల 10 ఉన్నత పాఠశాలలో కేజీబీవీ, గురుకుల పాఠశాల, మండల వ్యాప్తంగా 472 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 434 మంది ఉత్తీర్ణత సాధించారు 92!! నమోదు జరిగింది 237 మంది బాలురుల 216 మంది 235 మంది బాలికలలో 218 మంది ఉత్తీర్ణత సాధించారు మండలంలో ప్రథమ స్థానంలో రావినుతల పాఠశాల నుండి పి శ్రీవల్లి 531/ 600, డి విమల ముష్టికుంట ఉన్నత పాఠశాల నుండి 527/600, రెండవ స్థానం మూడవ స్థానం జై గణేష్ 507/600 ముష్టికుంట్ల, జడ్పీఎస్ఎస్ బ్రాహ్మణపల్లి పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బోనకల్ గురుకుల పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించిందని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య తెలిపారు

# ధర్మపురి వార్త

## ఉగ్రదాడిని నిరసిస్తూ గొల్లపల్లిలో బంద్ ప్రశాంతం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం సమీపంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గొల్లపల్లి బంద్ ప్రశాంతంగా కొసాగింది. ఈ బందులో వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని తమ దుకాణాలను మూసివేసి సంఘీభావం ప్రకటించారు.అమాయకులైన పర్యాటకులను ముష్కరులు లక్ష ్యంగా చేసుకొని కాల్పులకు తెగబడడం హేయమైన చర్య అని వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులు పేర్కొన్నారు.ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ పాకెట్స్ పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని మల్లన్నపెట్ గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన బిఆర్ ఎస్ నాయకులు ఆవారి చందు.ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ఎండలో పని చేస్తుండగా ఎండ తీవ్రత వల్ల జరిగే నష్టాలను వారికి వివరించారు అనంతరం వారికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.అనారోగ్యం బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## తూతూ మంత్రంగా పౌర హక్కుల దినోత్సవం

### హాజరు కానీ కొంత మంది అధికారులు

ఎండపల్లి, ప్రభాతవార్త:

దళితుల హక్కులు, అంటరాని తరం అస్పృశ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సి న పౌర హక్కుల దినోత్స వం మండల వ్యాప్తంగా తూతూ మంత్రంగా కొనసాగుతుంది. బుధవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్స వానికి రెవిన్యూ శాఖ నుండి ఆర్ ఐ మాత్రమే హాజరు కాగా మిగతా శాఖల అధికారులు ఎవరూ హాజరుకాక పోవడం ఈ కార్యక్రమం పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉన్న కానీ రెవిన్యూ శాఖ నుండి ఒకరు గ్రామ ప్రత్యేకాధికారి మాత్రమే హాజరయ్యారు. పౌర హక్కుల దినోత్స వాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అధికారుల నిరక్ష ్యంతో ప్రభుత్వ లక్ష ్యం నెరవేరడం లేదు.కాగా పౌర హక్కుల దినోత్స వం సమావేశానికి హాజరు కాని అధికారులు, పౌరులకు కల్పించాల్సి న హక్కులు ఎలా వివరిస్తారని, కాపాడతారని,కొంతమంది దళిత సంఘాల నాయకులు అభిప్రాయ పడుతున్నారు



# టెన్త్ ఫలితాల్లో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో కరీంనగర్ నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలది. ఫలితాలలో 577 మార్కులతో రామోజుల సాయిీశ్వర్, 573 మార్కులతో గంగిల సాన్విత్ రెడ్డి, 571 మార్కులతో ఉమ్మెంతుల మనస్విని, 570 మార్కులతో అగస్త్య మహావీర అత్యధిక మార్కులు సాధ్నిచారు. 550 ఆపైన మార్కులతో 39 మంది విద్యార్థులు, 500 మార్కులు ఆపైన 131 మంది విద్యార్థులు ఫలితాలు సాధ్నిచగా, 100శాతం ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధ్నిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్. బాలాజీ తెలిపారు. పారమిత విద్యా సంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ. ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు. ఎం. ప్రసాద్, టి.ఎస్వీ. రమణ, హన్మంతరావు , ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్, ఉపాధ్యాయలు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్.ఎస్.సి ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల విజయ దుందుభి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పదవతరగతి ఫలితాల్లో నగరంలోని కట్టరాంపూర్ కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు మరొకసారి అత్యుత్తమ మార్కులతో విజయ దుందుభి మోగించారు. పాఠశాలలో మొత్తంగా 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100శాతం ఉత్తీర్ణతతో 11 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైన రావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. అందులో సుశాంక్ 556, పూర్ణ శ్రీ 546, హారిక 529, శ్రీజ 524, హరిమిత్ కౌర్ 522, సిద్ధార్థ 521, అనీష్ 517, లక్ష్మీ ్ర మనోజ్ఞ516, శాన్విత్ 510, రోహిత్ 507, సాయి రక్ష 501 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ గున్నాల అర్చన, అధ్యాపక బృందం అభినందించారు.



పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ సాధారణ విద్యా ర్థులతో అసాధారణ ఫలితాలు సాధిం చుకుంటూ, నాటి జిపిఎ సిస్టంలో గాని నేటి మార్కుల సిస్టంలో గాని మా విద్యార్థులకు ఎవరు సాటి లేరు అని నిరూపించుకుంటూ ముందుకు సాగు తున్నామని వివరించారు. ఈ ఘన విజయంకు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందమునకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# పది ఫలితాల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



పది ఫలితాల్లో కరీంనగర్ బ్లూబెల్స్ విద్యార్థులు

అత్యుత్తమ మార్కులు సాధించినట్లు బ్లూ బెల్స్ పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి తెలిపారు. పదో తరగతి ఫలితాలలో బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు వరుసగా పదవ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ సంవత్సరం ఎస్ ఎస్ సి ఫలితాలలో 575 మార్కులతో కె. స్మరణి సాధించి విజయ దుందుభి మోగించారు. పలితాల్లో కె. స్మరణి 575, జి. శ్రావ్య 574, పి. నిశ్వక 572, డి. శ్రీనిధి 567, కె. శ్రీనిధి 555, వి. బిందు లహరి 552, కె. హర్షవర్ధన్ 55, ఎం. భవిత్ 546, కె. హరిణి 546, కె. అక్షి త 544 మార్కులు సాధించినట్లు వెల్లడిం చారు. మొత్తం 37 మంది విద్యార్థులకు గాను 26 మంది 500 పైగా మార్కులు సాధించారనీ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ జంగ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థులను, అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. 32 మంది విద్యార్థులు 80శాతం పైగా మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవతరగతి ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

సంచలనాత్మక ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పరీక్ష ఏదైనా, ఫలితం ఏదైనా అగ్రస్థానం అల్ఫోర్స్ దే అనిమరోసారి నిరూపించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళిక ప్రారంభంలోనే పలు సూచనలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ సూచనలను కఠినంగా అమలుపరిచి విద్యార్థుల్లో విజయ రహస్యాన్ని పెంపొందిస్తామని తెలిపారు.. ఈ క్రమంలో బుధవారం విడుదల చేసిన యస్.యస్.సి ఫలితాలలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మా ర్కులతో ఘన విజయం సాధించారని వెల్లడిం చారు. అందులో బి. సాత్విక్ 589, ఎ. విష్ణుప్రియ, కె. శివరాణి, 588, కె. ఐశ్వర్య 587, యన్. సాత్విక్, ఎ. అన్విత్ 586, వి. అక్షర, జి. సహస్ర, సిహెచ్ ఆశ్రయ, టి. చరన్కుమార్ వి. అక్షర 585, టి. అక్షర, జి. శ్రీమేదా, వి. శివ చరణ్, పి. గణేశ్, యన్. మధుశాలిని, కె. వినయ్ 584, ఎన్. నేహా, టి. నిత్య, జి. అఖిలా రెడ్డి, కె. ప్రణయ్, పి. అఖిల్ రావు 583, జి. సహజ 582, డి. విశ్వతేజ, కె. శోభన, కె. ఆలియా, యం. హర్షి, జి. ఐశ్వర్య, టి. కిషోర్ 581, యం. శృతకీర్తి, యం. డి. ముఖీత్, అర్. మోనిమా, కె. సహస్ర రెడ్డి, వి. బృహతి, ఎ. రంజిత్ రెడ్డి, కె. సుకృతి 580 అత్యుత్తమ మార్కులతో ఘనవిజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. 1140 విద్యార్థులకు 861 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధిం చారని, 35 మంది విద్యార్థులు 580 మార్కులకు పైగా, 110 మంది విద్యార్థులు 570 మార్కులకు పైగా, 341 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను, అల్ఫోర్స్ విద్యా సంస్థలను అగ్రభాగాన నిలిపినందుకు సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ పుష్పగుచ్చాలతో పాటు స్కోరు కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో అచీవర్స్

# విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, బుధవారం విడుదల చేసిన టెన్త్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అందులో విద్యార్థులు ప్రథమ శ్రేణిలో వంద శాతం ఉత్తీర్ణతో ముందు వరసలో నిలిచారు. ఈ ఫలితాలలో మొత్తం ముప్పై ఒకటి మంది విద్యార్థులలో, ఇరవై రెండు మంది విద్యార్థులు, ఐదు వందలకు పైగా మార్కులు సాధించి, సత్తా చాటారు. అందులో ఇద్దరు విద్యార్థినులు ఐదు వందల డెబ్బై రెండు మార్కులు, నలుగురు విద్యార్థులు ఐదు వందల యాభై మార్కులు సాదించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించడం జరిగింది. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పది ఫలితాలలో

# భగవతి, ఆర్విన్ ట్రీ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కరీంనగర్ భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో విజయకేతనం ఎగురవేసారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ బి. రమణ రావు, డైరెక్టర్ బి. విజయలక్ష్మి ్ర విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు కేవలం మార్కులు సాధించడమే కాదు , భవిష్యత్తులో ఉన్నత విద్యలో కూడా రాణిస్తున్నారని తెలిపారు. ఫలితాలలో మనస్వితశ్రీ 578, సుశ్రుత్ 577, వైష్ణవి 575, సాయి అక్షయ రెడ్డి 574 , రవి చంద్ర 573, చరణ్ 572 మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## కొండపూర్ గ్రామంలో ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం.

ప్రభాతవార్తముస్తాబాద్




మండలం కొండాపూర్ గ్రామంలోని శ్రీ పెద్దమ్మ పెదరాజుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ముదిరాజ్ సంఘ సభ్యులు నిర్వహించారు.. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు మంగళ హారతులు సమర్పించారు.. అనంతరం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవం ఘనంగా జరిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపించారు.. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో విద్యార్థుల ప్రతిభ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని విద్యాధి కారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 463 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 457 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 6గురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. కేరళ మోడల్ పాఠశాలకు చెందిన ఎర్రం సాత్విక్ 577 ప్రథమ, వేములవాడ జ్యోతి 575 మార్కులతో ద్వితీయ స్థానములో మండల టాపర్ లు గా నిలిచారన్నారు.

## పేద ముస్లింల మేలు కోసమే చట్ట సవరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ2025 కు సంబంధించిన కార్యశాల బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ చట్ట సవరణ2025 ముస్లిం పేదల సంక్షేమం కొరకే తీసుకురావడం జరిగిందని అన్నారు. వక్ఫ్ బోర్డు ఇప్పటివరకు ముస్లిం పెత్తందారుల చేతుల్లో ఉన్నదన్నారు. లక్షల ఆస్తుల నుండి వేలకోట్ల రూపాయల ఆదాయాన్ని కొన్ని ముస్లిం కుటుంబాలు మాత్రమే అనుభవిస్తున్నాయని విమర్శించారు. దేశంలో లక్షల కొద్ది పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తుల ఆదాయం దక్కకుండా కొంతమంది పెత్తందారులు స్వాహా చేశారని అన్నారు. వక్ఫ్ బోర్డు రాజ్యాంగబద్ధం చేయడం ద్వారా వక్ఫ్ ఆస్తులు, ఆదాయానికి సంబంధించిన పారదర్శకత వస్తుందని అన్నారు. ఇట్టి ఆస్తులను , ఆదాయాన్ని పేద ముస్లింలకు అందించే విధంగానే కేంద్రం చట్ట సవరణ చేయడం జరిగిందని సూచించారు. పేద ముస్లింల న్యాయం కోసమే చట్ట సవరణ జరిగిందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు చట్ట సవరణపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. గతంలో ట్రిపుల్ తలాక్ సంబంధించిన చట్టం ద్వారా మహిళలకు న్యాయం జరిగిందని అన్నారు. నేడు వక్ఫ్ చట్టం పేద ముస్లింల న్యాయం కోసం అని మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తక్క, మామిడి హరీష్, మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల నాయకులు పొన్నం కృష్ణ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

భారత దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని మండల కాంగ్రెస్ ఇంచార్జ్ దేవరాజు పేర్కొన్నారు. మండలములోని వల్లంపట్ల, ముస్కువానిపల్లె, ఒబులా పురం తదితర గ్రామాల్లో జై బాపు, జై భీమ్, సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఇంచార్జ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బిజెపిని బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కట్ల గురువారెడ్డి, మ్యాకల శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్,నాయిని రమేష్ గౌడ్, కొత్తపల్లి తిరుపతి, మల్లారెడ్డి, నేరెళ్ల విజయ్ గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్,రాజిరెడ్డి,యాస తిరుపతి, బిగుళ్ల విజయ్, కరుణాకర్ రెడ్డి, రాజు,నక్క రవి,కీసరి సుజాత,మధు, రాజు,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజు 4వ వార్షికోత్సవం

ముస్తాబాద్,ప్రభాతవార్త



ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల ఆలయ నాలుగు వ వార్షికోత్సవంలో భాగంగా ముదిరాజుల ఆరాధ్య దైవమైన వార్షికోత్సవ వేడుకలు రెండు రోజులపాటు ముదిరాజ్ సంఘ సభ్యులు కనుల పండుగగా నిర్వహిస్తున్నారు మంగళవారం రోజున పుట్టకు ధని పోయుట పోచమ్మ బోనాలు సాయంకాలం పెద్దమ్మ బోనాలు బైండ్ల రాజుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించి బుధవారం రోజున శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణాన్ని వివిధ జిల్లాల మండలాల ముదిరాజ్ నాయకులు కుల బాంధవులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షి ంచి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ చికోడ్ ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల నాలుగో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల ఆశీస్సులతో ప్రజలందరినీ చల్లగా చూడాలని పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో దీవించు తల్లి అని వేడుకొన్నారు . ఈ ఈ కార్యక్రమంలో చికోడ్ ముదిరాజ్ సంఘ సభ్యులు కుల బాంధవులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలంలో 99.23 శాతం ఉత్తీర్ణ

గంభీరావుపేట, ప్రభాతవార్త



:రాష్ట్రవ్యాప్తంగా బుధవారము విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గంభీరావుపేట మండలంలో 99.23 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఆదర్శ, నర్మాల గురుకుల పాఠశాల తో పాటు ప్రైవేట్ పాఠశాలతో కలిపి 542 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, అందులో 542 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల పరిధిలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలకు చెందిన ఆర్ విష్ణు ప్రియ విద్యార్థిని 600 మార్కులు గాను, 580 మార్కులు సాధించి మండల వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచారు. దాదాపు 290 మంది విద్యార్థులు 500 పైబడి అత్యధిక మార్కులు సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## యువతి వివాహానికి టేకు మంచాల వితరణ



ఇల్లంతకుంట, ప్రభాతవార్తమండలములోని

సోమారంపేట గ్రామంలో సంకిటి బక్కయ్య మంగ కూతురు అశ్విని కనకరాజ్ ల వివాహానికి బుధవారం టేకు మంచాలు అందించారు. బిటి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి 10 వేల రూపాయల విలువ గల మంచాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ స్వర్ణంజలి,బొల్లారం ప్రసన్న కుమార్, మేక శ్రీనివాసు,అంతగిరి అనిల్, కేశవేణి భూమేశ్ , మూడపెల్లి. మధు, పోరెడ్డి మహేందర్ రెడ్డి, బొంగోని శ్రీనివాసు, సంకిటి రాజు,మిన్ను,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థినిల హవా

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులలో విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డాక్టర్, కే అశోక్ తెలిపారు ఇందులో 97!! ఉత్తీర్ణత సాధించారన్నారు ఎస్ అక్షయ 541మార్కులతో మొదటి స్థానం ఎం రిషిత 536 మార్కులతో రెండవ స్థానం ఇ నిషిత 529 మార్కులతో మూడో స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ డాక్టర్ కే అశోక్ తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ డా,కే అశోక్ ఉపాధ్యాయ బృందం పి డి ప్రతాప్ కుమార్,రామస్వామి,మధు, లక్ష్మణ్,స్వాతి లు అభినందించారు

## రైతుల భూ సమస్యల పరిష్కారం కొరకే భూ భారతి చట్టం

వీర్నపల్లి ప్రభాత వార్త:

భూ భారతి చట్టం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమేనాని వీర్నపల్లి మండలంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారురాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)!!చట్టం 2025పై అవగాహన సదస్సును వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ,ఇతర మంత్రుల సమక్షంలో చట్ట ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కని వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు.గతంలో అసైన్ మెంట్ కమిటి ఉండేదని, ధరణి చట్టం తో!! దానిని తొలగించారని వివరించారు. ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొనిందించారని విమర్శించారు. తాత ముత్తాతలు కొన్న భూమిలను ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదురుకొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,500 సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దళాబ్దాల కల ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు.ఇంకా కొన్ని కార్యక్రమాలను అమలు చేసుకోవాలని త్వరలోనే వాటిని కూడా అమలు చేసుకుందామని,యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు. దీని ద్వారా సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం మొక్క లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లకావత్ రాములు నాయక్,ఏ ఎం సి వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్,తహసిల్దార్ ముక్తార్ పాషా,ఎంపిడిఓ అబ్దుల్ వాజిద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,ఏ ఎం సి డైరెక్టర్ చంద్రమౌళి, నక్క శ్రీనివాస్, మాజీ పోత్గల్ ఏ సి డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్ జోగుల కాంతయ్య, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారులు రైతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కర్రెగుట్ట ను వెంటనే నిలిపివేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

కర్రె గుట్ట ను వెంటనే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ బలగాలను మోహరించి మావోయిస్టు పార్టీని అంతం చేయాలని కేంద్రం కంకణం కట్టుకుందని విమర్శలు చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చివరి మావోయిస్టును చంపే దాకా వదిలిపెట్టబోమని మాట్లాడటం ప్రజాస్వామికమని అన్నారు. సైన్యం తమ సొంత ఆస్తిగా హోం శాఖ మంత్రి మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. మావోయిస్టు పార్టీ ప్రతినిధులు శాంతి చర్చలకు పిలవాలని కోరుతుంటే వారిని గౌరవించి పిలవకుండా తుదిముట్టించే దాకా వదులబోమనటం దుర్మార్గమన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్ గడ్ అడవుల్లోని ఆదివాసులను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు కొనసాగిస్తున్నదన్నారు. సాయుధులైన మావోయిస్టులకు ,పోలీస్ బలగాలకు మధ్య జరుగుతున్న యుద్ధంలా లేదని, బలగాలు అడవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడువుల నుంచి వెళ్లగొట్టేలా ఉందన్నారు. అక్కడ మానవ, ఆదివాసి, గిరిజన హక్కులను హరణ జరుగుతున్నదని, ఛత్తీస్ గడ్ తెలంగాణ అటవీ ప్రాంతంలోని విలువైన స్వదేశీ ఖనిజ సంపదను, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని ఇప్పటికే శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో ఆ మేరకు స్పందించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.